

స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి డాక్టర్ స్వామి

ఒంగోలు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకం ఆవిష్కరణ

వచ్చే ఏడాది జూన్‌కు వెలిగొండ తొలిదశ పూర్తి చేస్తామని ప్రకటన

ఆకట్టుకున్న శకటాలు, స్టాల్స్

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

465 మందికి ప్రశంసాపత్రాలు



మాట్లాడుతున్న మంత్రి స్వామి

జెండా వందనంలో మంత్రి స్వామి, ఎంపీ మాగుంట, కలెక్టర్ అన్సారియా, ఎస్పీ దామోదర్

అందరి సహకారంతో ప్రగతి

జిల్లావ్యాప్తంగా దేశభక్తి ఉప్పొంగింది. జాతీయతా భావం వెల్లివిరిసింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రజానీకం శుక్రవారం ఘనంగా జరుపుకుంది. వాడవాడలా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ఒంగోలులోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరించారు. విధి నిర్వహణలో ప్రతిభ చూపిన 465 మంది అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందించారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.





మహనీయుల వేషధారణలో చిన్నారులు

ఒంగోలు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా జిల్లాను ప్రగతి పథంలో నడిపించేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. జిల్లాలోని సహజవనరుల సద్వినియోగంతోపాటు ఏటా 15శాతం వృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నదన్నారు. పేదరిక నిర్మూలన లక్ష్యంతో పీ4 పేరుతో వినూత్న విధానాన్ని ప్రజాప్రభుత్వం చేపట్టిందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంత్రి డాక్టర్ స్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. పేదల సేవలో ప్రభుత్వం దృఢనిశ్చయంతో ముందుకు సాగుతున్నదని చెప్పారు. శుక్రవారం నుంచి ప్రజా రవాణా శాఖ ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులోకి తెచ్చామన్నారు.

వెలిగొండపై చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

జిల్లాలో ప్రధానమైన వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని మంత్రి డాక్టర్ స్వామి స్పష్టం చేశారు. వచ్చే ఏడాది జూన్ నాటికి ఆ ప్రాజెక్టు తొలిదశ పూర్తిచేసి లక్షా 19వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, 9.50 లక్షల మందికి తాగునీరు అందిస్తామని ప్రకటించారు. గుండ్లకమ్మ ద్వారా సాగు, తాగునీరు అందించడంతోపాటు ఇతర నీటి వనరుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దొనకొండ ఇండస్ట్రియల్ హబ్‌లో పరిశ్రమల ఏర్పాటుకు వివిధ సంస్థలు ముందుకు వస్తున్నాయన్నారు. జిల్లాలో కీలకమైన నడికుడి- శ్రీకాళహస్తి రైల్వే మార్గంతోపాటు పలు జాతీయ రహదారుల పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.



విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు



ఆరోగ్య సూత్రాలపై వినూత్న ప్రచారం



పోలీస్ గౌరవ వందనం



మొదటి బహుమతి సాధించిన వ్యవసాయ శాఖ శకటం

రూ.1,290 కోట్లతో వాటర్‌గ్రిడ్ పథకం

పశ్చిమప్రాంతంలో తాగునీటి సౌకర్యం పెంపు లక్ష్యంతో ఇటీవల రూ.1,290 కోట్లతో వాటర్ గ్రిడ్ పథకం మంజూరైందని మంత్రి వెల్లడించారు. దీనివల్ల ఏడు నియోజకవర్గాల్లోని 17 మండలాల్లో ఉన్న 579 అవాసాలకు నీరు అందుతుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో అమృత్ 2.0 పథకం ద్వారా రూ.370 కోట్ల పనులు మంజూరు చేశారన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ ప్రదర్శించిన శకటాలు, స్టాల్స్ ఆకట్టుకున్నాయి. దేశభక్తిని చాటిచెప్తూ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యరూపకాలు ఆలరించాయి. విధి నిర్వహణలో ప్రతిభ చూపిన 465 మంది అధికారులు, ఉద్యోగులకు మంత్రి డాక్టర్ స్వామి ప్రశంసాపత్రాలను అందించారు. కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, కలెక్టర్ తమీమ్ అన్సారియా, జేసీ గోపాలకృష్ణ, ఎస్పీ దామోదర్, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఒడా చైర్మన్ రియాజ్, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య పాల్గొన్నారు.



దేశభక్తిని చాటేలా విద్యార్థుల విన్యాసాలు

పీడీసీసీబీలో సైబర్ అవేర్‌నెస్‌పై వాట్సాప్ చానల్

- నాలుగు కొత్త రుణ పథకాలు
- ప్రారంభించిన చైర్మన్ సీతారామయ్య



వాట్సాప్ చానల్‌ను ప్రారంభిస్తున్న పీడీసీసీబీ చైర్మన్ సీతారామయ్య

ఒంగోలు విద్య, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : ఖాతాదారులు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకొని నష్టపోకుండా వారిని చైతన్యవంతం చేసేందుకు పీడీసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో సైబర్ అవేర్‌నెస్ వాట్సాప్ చానల్‌ను ఏర్పాటు చేశారు. దీన్ని బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య శుక్రవారం ప్రారంభించారు. అనంతరం సైబర్ అవేర్‌నెస్ మొదటి పోస్టర్‌ను బ్యాంకు సిబ్బంది వాట్సాప్‌కు పోస్టు చేశారు. బ్యాంకు నూతనంగా ప్రారంభించిన స్వర్ణోత్సవ డిపాజిట్ స్కీం కింద ఇప్పటి వరకు రూ.19 కోట్ల మేర డిపాజిట్లు సేకరించినట్లు ఆయన వెల్లడించారు. ఖాతాదారులకు, ప్రజలకు విరివిగా రుణాలను అందించేందుకు నాలుగు కొత్త పథకాలను ప్రారంభించినట్లు సీతారామయ్య చెప్పారు. ప్రకాశం వ్యవసాయ భూమి కొనుగోలు రుణం, ప్రకాశం అన్నదాత నేస్తం రుణం, ప్రకాశం రెంట్ ఈడీ రుణాలు, ప్రకాశం డాక్టర్ ఎడ్ రుణం పేరుతో వీటిని ఇస్తామన్నారు. బ్యాంకు అభివృద్ధికి డిపాజిట్‌లు, లోన్ రికవరీ మేళాలు నిర్వహిస్తామన్నారు.

పులి కదలికలపై నిఘా

- చిన్నారుట్ల గూడెం పరిసరాల్లో కెమెరాల ఏర్పాటు
- సిబ్బంది రహస్య పర్యవేక్షణ



చిన్నారుట్ల గూడెం పరిసరాల్లో ఏర్పాటు చేస్తున్న కెమెరాలు

పెద్దదోర్నాల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చిన్నారుట్ల గిరిజనగూడెంలో నిద్రిస్తున్న చిన్నారిని చిరుతపులి ఈడ్చుకెళ్లే ప్రయత్నం చేసిన నేపథ్యంలో అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. రేంజ్ అధికారి హరి రంగంలోకి దిగి జాగ్రత్తలు తీసుకున్నారు. జంతువును ట్రాప్ చేసి పట్టుకోవడం, దానిని అరణ్యంలోకి విడిచిపెట్టడం కోసం గూడెం పరిసరాల్లో నిఘా కెమెరాలను ఏర్పాటు చేశారు. పాదముద్రలు కూడా సేకరించారు. కొంత మంది సిబ్బందిని నియమించి రహస్య ప్రాంతాల్లో పర్యవేక్షిస్తున్నారు. చిన్నారిపై దాడి చేసింది నిజంగా చిరుత పులేనా? లేక మరే జంతువైనా ఇలా చేసిందా? అనే సందేహంతో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎఫ్ఆర్‌వో హరి మాట్లాడుతూ చెంచు గిరిజనుల సాయంతో ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు.

వామ్మో.. వాసెక్టమీ!

అపోహలతో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ముఖం చాటేస్తున్న మగాళ్లు

ఐదేళ్లలో కేవలం 21 మందికి మాత్రమే శస్త్ర చికిత్స

మహిళలకే అత్యధిక సర్జరీలు

వైద్యులు అవగాహన కల్పిస్తున్నా ముందుకురాని పురుషులు

వాసెక్టమీ (కుటుంబ నియంత్రణ) ఆపరేషన్ అంటేనే మగవారు ముఖం చాటేస్తున్నారు. అసలు ఆ పేరు వింటేనే హడలిపోతున్నారు. జిల్లాలో ఏటా వెయ్యి మందికి వాసెక్టమీ చేయాలన్నది లక్ష్యంకాగా కనీసం పది లోపు కూడా జరగడం లేదు. గడచిన ఐదేళ్ల గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం ఇట్టే అర్థమవుతుంది. వాసెక్టమీపై పురుషుల్లో ఉన్న అనేక అపోహలు, అనుమానాలు ఇందుకు కారణమవుతున్నాయి. ప్రస్తుతం ఎన్నో ఆధునిక వైద్య పద్ధతులు, పరికరాలు అందుబాటులోకి వచ్చినందున ఎలాంటి ఆందోళన అవసరం లేదని వైద్యులు చెప్తున్నప్పటికీ మగాళ్లు మాత్రం ముందుకు రావడం లేదు. దీంతో వాసెక్టమీ లక్ష్య సాధనలో వైద్యారోగ్య శాఖ పూర్తిగా వెనుకబడిపోతోంది.



ఒంగోలు కార్పొరేషన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : కుటుంబం విషయంలో తీసుకునే నిర్ణయాల్లో భార్యాభర్తలది సమాన బాధ్యత. అయితే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు మాత్రం మగవారు దూరంగా ఉంటున్నారు. ఆ మాట వింటేనే అమ్మో.. అంటున్నారు. వైద్యారోగ్యశాఖ అధికారులు అనేక విధాలుగా అవగాహన కల్పించినా వాసెక్టమీలు మాత్రం చేయలేకపోతున్నారు. గడిచిన ఐదేళ్ల గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం అర్థమవుతుంది. మహిళలు వేల సంఖ్యలో ట్యూబెక్టమీ ఆపరేషన్‌లు చేయించుకోగా, వాసెక్టమీ చేయించుకున్న పురుషుల సంఖ్య 25 కూడా లేకపోవడం పరిస్థితిని తేటతెల్లం చేస్తోంది.

జిల్లాలో ఇదీ పరిస్థితి

జిల్లాలోని ఒంగోలులో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్), మార్కాపురంలో జిల్లా వైద్యశాల ఉంది. ప్రైమరీ హెల్త్ సెంటర్ (పీహెచ్‌సీ)లు 89, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లు 9 వరకు నడుస్తున్నాయి. వాటితోపాటు ఏరియా ఆసుపత్రులు మరో 9 ఉన్నాయి. ఈ ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకు సుమారు 1,500 వరకు ప్రసవాలు జరుగుతున్నాయి. వారిలో అత్యధికశాతం మహిళలే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకుంటున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో జిల్లావ్యాప్తంగా సుమారు నెలకు 1,500 ప్రసవాలు జరుగుతుండగా, మహిళలే ఎక్కువ మంది కు.ని ఆపరేషన్‌లు చేయించుకుంటున్నట్లు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. కుటుంబ నియంత్రన శస్త్ర చికిత్స అంటే మహిళలకు మాత్రమే అనే భావన అన్ని వర్గాల్లో లోతుగా పాతుకుపోయింది. దీనివలన వాసెక్టమీ ఆపరేషన్లు పూర్తిగా తగ్గిపోయాయి.

అపోహలు.. అనుమానాలు

మగవారిలో లేనిపోని అపోహల కారణంగానే వాసెక్టమీకి వెనకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఆపరేషన్ చేయించుకుంటే సంసార సుఖానికి ఆటంకం కలుగుతుందని, పనులు చేయలేమని, ఇతర సైడు ఎఫెక్ట్ వస్తాయన్న భయం, ఆందోళన కారణంగా వారు ముందుకు రావడం లేదని అధికారులు వెల్లడిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పురుషుల్లో అపోహలు ఎంతో కొంత సహజమైనప్పటికీ అన్నీ తెలిసి, ఆధునిక పరిజ్ఞానం అందిపుచ్చుకున్న పట్టణ ప్రాంతాలకు చెందిన పురుషులను కూడా వెంటాడుతున్నాయి. ప్రస్తుతం ఎన్నో ఆధునిక వైద్య పరికరాలు, పద్ధతులు అందుబాటులోకి వచ్చినందున ఎలాంటి ఆందోళన అవసరం లేదని వైద్యులు చెప్తున్నప్పటికీ మగాళ్ల మాత్రం ముందుకు రావడం లేదు. దీంతో వాసెక్టమీ లక్ష్య సాధనలో వైద్యారోగ్యశాఖ వెనుకబడిపోతోంది.

మొదటి నుంచి వెనుకడుగే..

దేశంలో జనాభా నియంత్రణ లేకపోవడం వలన పేద, మధ్య తరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని కేంద్రం ఎప్పుడో గుర్తించింది. ఆ ప్రభావం ప్రభుత్వాలపై కూడా పడుతున్నందున 1952లోనే జనాభా నియంత్రణకు శ్రీకారం పలికింది. ఏటా లక్ష్యాలను నిర్దేశిస్తూ కుటుంబ నియంత్రణకు ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటోంది. అయితే గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై పెద్దగా దృష్టి సారించకపోవడంతో అనుకున్న ఫలితాలు సాధ్యపడలేదు.



ఒంగోలులో ఉచిత బస్సు పథకం ప్రారంభంలో పాల్గొన్న మంత్రి స్వామి, ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే బీఎన్, మారిటైం బోర్డు చైర్మన్ సత్య, ఒడా చైర్మన్ రియాజ్, గొట్టిపాటి లక్ష్మి (ఇన్‌సెట్‌లో) బస్సును నడుపుతున్న ఎమ్మెల్యే జనార్దన్

కోలాహలంగా..

- స్త్రీశక్తి పేరుతో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం
- ఒంగోలులో ప్రారంభించిన మంత్రి డాక్టర్ స్వామి
- ఇతరచోట్ల ఎమ్మెల్యేల చేతులమీదుగా..
- తొలుత సీఎం కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారం
- అనంతరం బస్సులలో కొంతదూరం ప్రయాణం
- ఒంగోలులో డ్రైవింగ్ చేసిన దామచర్ల

ఒంగోలు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : కూటమి పార్టీల తరఫున ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో మరో పథకం ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం శుక్రవారం నుంచి అమలులోకి వచ్చింది. అమరావతిలో సీఎం పాల్గొన్న కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. దాన్ని జిల్లాలోని అన్ని ఆర్టీసీ డిపోలు, బస్టాండ్‌లలో ప్రత్యేకంగా అధికారులు ప్రదర్శించారు. జిల్లాలో ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమం కోలాహలంగా ప్రారంభమైంది. ఒంగోలులోని ఆర్టీసీ బస్టాండ్‌లో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, బీఎన్ విజయ్‌కుమార్, కలెక్టర్ తమీమ్ అన్సారియా, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, పలువురు ప్రజాప్రతినిధులు, పెద్దసంఖ్యలో మహిళలు, పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దామర్ల జనార్దన్ బస్సు డ్రైవ్ చేయగా ఇతర ప్రజాప్రతినిధులు కూర్చొని కొద్దిదూరం నగరంలో ప్రయాణించారు. మరో పల్లెవెలుగును సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ ప్రారంభించారు. బస్సులో టికెట్లు కొట్టి పలువురు మహిళలు, నాయకులతో కలిసి బస్సులో సంతనూతలపాడు వరకు ప్రయాణించారు. ఇతర ప్రాంతాల్లోనూ ఇలాగే ఉత్సాహంగా కార్యక్రమం సాగింది. మార్కాపురం బస్సు డిపోలో అక్కడి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, కనిగిరిలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరులో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఉచిత బస్సు సౌకర్య కార్యక్రమాన్ని ప్రారంభించారు.

తండ్రి బాకీ కట్టలేదని కుమార్తె కిడ్నాప్!

- రెండు గంటల్లోనే ఛేదించిన పోలీసులు
- తల్లిదండ్రులకు బాలిక అప్పగింత
- అదుపులో నిందితుడు

మెయిన్‌లో..

మహిళా సాధికారతకు పెద్దపీట!

సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం..
జగన్‌లాగా ప్రజలను మోసం చేయలేదు.. : మంత్రి స్వామి
ఒంగోలులో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ప్రారంభం
హాజరైన ఎంపీ మాగుంట, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్, కలెక్టర్ అన్సారియా

ఒంగోలు కార్పొరేషన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : మహిళ సాధికారత కోసం కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ వెనుకడుగు వేయకుండా అమలు చేస్తున్నామని, అందులో భాగంగా స్త్రీశక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణం కల్పిస్తున్నట్లు రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా ఆర్టీసీ మహిళలకు ఉచితంగా ప్రయాణం పథకాన్ని మంత్రి స్వామి శుక్రవారం ఒంగోలులో లాంఛనంగా ప్రారంభించారు. స్థానిక ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్‌అన్సారియా, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, బీఎన్.విజయ్‌కుమార్, మారటోరియం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, దర్శి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి, మేయర్ గంగాడ సుజాత, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్‌లతో కలిసి ఉచిత బస్సులను ప్రారంభించారు. అనంతరం మంత్రి స్వామి మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా మహిళలకు ఆర్టీసీ ఉచితంగా ప్రయాణించే పథకం ప్రారంభించడం సంతోషంగా ఉందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళులాగా భావిస్తుందని తెలిపారు. లోటు బడ్జెట్‌లు ఉన్నప్పటికీ సూపర్‌సిక్స్ హామీలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. గడిచిన ఐదేళ్ళు అధికారాన్ని అడ్డుపెట్టుకుని అరాచకాలు చేసిన జగన్ ప్రజల సంక్షేమాన్ని విస్మరించారని మంత్రి ఆరోపించారు. జగన్‌లాగా మోసం చేయలేదని, అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. పేదలకు త్వరలోనే ఇచ్చే ఇళ్ళ పట్టాలు కూడా మహిళల పేరుతో ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. ఎంపీ మాగుంట మాట్లాడుతు ఆర్టీసీ మహిళలకు ఉచిత ప్రయాణం వారికి ఎంతో ప్రయోజనం కలిగిస్తుందని చెప్పారు. ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ ప్రతి ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. స్త్రీశక్తి పథకం మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు ఎమ్మెల్యే బీఎన్. విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలన్నీ సమర్థవంతంగా అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. కలెక్టర్ అన్సారియా మాట్లాడుతూ మహిళకు ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణించడం కోసం జిల్లాలో 316 బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. అలాగే ఐదు ప్రధాన బస్‌డిపోలు, 20 సాధారణ బస్‌స్టాండ్‌లలో మౌలిక వసతులు కల్పించామని, అలాగే ప్రయాణం సమయంలో మహిళలకు మరింత భద్రత ఉండేలా అవసరమైన చర్యలు తీసుకుననట్లు చెప్పారు. ఈ సందర్భంగా విజయవాడలో సీఎం చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించిన కార్యక్రమాన్ని ప్రయాణికులు వీక్షించేందుకు ఆర్టీసీ అధికారులు ఎల్‌ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్‌ఎం సత్యనారాయణ, డిపో మేనేజర్ శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ బి.ఫణికుమార్, టీడీపీ నాయకులు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల స్వయంగా బస్సును నడపగా మంత్రి స్వామి, సత్య, బీఎన్.విజయ్‌కుమార్, గొట్టిపాటి లక్ష్మిలతోపాటు పలువురు మహిళలు బస్సులో ప్రయాణించారు.




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి స్వామి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

ఉచిత ప్రయాణంపై సర్వత్రా హర్షం

కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రారంభించడంపై వృద్ధులు, విద్యార్థినులు, గృహిణుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శ్రీశైలం వెళ్ల వస్తా..



- డక్కుల లక్ష్మమ్మ, రామలేరు గ్రామం

ఎన్నో సంవత్సరాల నుంచి శ్రీశైలం వెళ్ళాలని కోరిక ఉంది. అయితే అంత డబ్బులు లేక ఆశ తీరలేదు. అయితే చంద్రబాబు పుణ్యమా అని ఒక్కసారి అయినా ఉచిత ప్రయాణంతో శ్రీశైలం వెళ్ళి వస్తాను. తరువాత విజయవాడ కనకదుర్గ అమ్మవారిని కూడా చూడాలి. ఇన్నాళ్ళకు నా కోరిక తీర బోతున్నందుకు చాలా ఆనందంగా ఉంది.

చాలా సంతోషంగా ఉంది..



- వెన్నెల, విద్యార్థిని, ఒంగోలు

చాలా చాలా హ్యాపీగా ఉంది. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం విద్యార్థినులకు ఎంతో ఉపయోగపడుతుంది. నేను ఒంగోలులో బీటెక్ చదువుతున్నాను. నా ఫ్రెండ్స్ చాలా మంది ఇతర ప్రాంతాల నుంచి వస్తుంటారు. ప్రతిరోజు బస్సులో వచ్చి, అక్కడ నుంచి కాలేజీకి ఆటోలో రావాలి. వాళ్ళకి రోజుకు రూ.150 ఖర్చు అవుతుంది. ఇప్పుడు ఆ బాధ లేదు. హ్యాపీగా బస్సులో ఫ్రీగా ప్రయాణం చేయొచ్చు. ఈ పథకం విద్యార్థినులకు మేలు జరుగుతుంది. బస్‌పాస్‌లు కూడా తీసుకునే పనిలేదు.

సాంస్కృతిక కార్యక్రమాలు అదరహో..!


ఒంగోలు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో విద్యార్థులు ప్రదర్శిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

పాల్గొన్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ తోపాటు కార్పొరేషన్ చైర్మన్

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశ ఔన్నత్యాన్ని ప్రతిబింబించాయి. డ్రీమ్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ఆపరేషన్ సిందూర్, బిట్రగుంట కేజీబీవీ విద్యార్థులు ప్రదర్శించిన నమోనమో భారతభూమి నృత్యానికి ప్రథమ బహుమతి లభించగా.. గుంటూరు ఆక్స్‌ఫర్డ్ స్కూలు విద్యార్థులు థీమ్ సాంగ్‌కు, ఆలకూరపాడు జడ్పీ హైస్కూలు విద్యార్థులు ప్రదర్శించిన ఇదే మనభారతం నృత్యానికి ద్వితీయ బహుమతి లభించింది. శ్రీసరస్వతి కాలేజీ విద్యార్థులు ప్రదర్శించిన సైనికా ఓ సైనికా నృత్యానికి, సూర్య ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన దేశమంటే మట్టికాదు అనే నృత్యానికి తృతీయ బహుమతి లభించింది. పేస్ కాలేజీ విద్యార్థుల నృత్యానికి కన్సొలేషన్ బహుమతులు లభించింది. మంత్రి స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు.

● ఆకట్టుకున్న శకటాలు

ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలు శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను ఏర్పాటుచేసిన శకటాల్లో వ్యవసాయ అనుబంధ శాఖల శకటానికి ప్రథమ బహుమతి లభించగా, సంక్షేమశాఖలు, వైద్య ఆరోగ్యశాఖ శకటానికి ద్వితీయ బహుమతి, జిల్లా విద్యాశాఖ శకటానికి తృతీయ బహుమతి లభించింది. స్త్రీశిశు సంక్షేమశాఖ, జిల్లాపంచాయతీ, జిల్లా పరిషత్, ఆర్‌డబ్ల్యూఎస్, డ్వామా, ఐసీడీఎస్, ఆర్టీసీ శాఖలు తమ శకటాల ద్వారా ఆయా శాఖల్లో అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ నిర్వహించారు.

● స్టాల్స్‌ను సందర్శించిన మంత్రి స్వామి

వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జిల్లా మంత్రి డాక్టర్ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోదర్‌లు సందర్శించారు. మెప్మా, ఆర్‌డబ్ల్యూఎస్, ఐసీడీఎస్, వ్యవసాయశాఖ, విద్యాశాఖ, ఉద్యాన, ఏపీఎంఐపీ, జలవనరులశాఖ, మత్స్యశాఖ, అటవీశాఖ, పరిశ్రమలశాఖ, గనులశాఖ, పశుసంవర్ధకశాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ చూపరులను ఆకట్టుకున్నాయి.

465 మందికి ప్రశంసాపత్రాలను అందజేసిన మంత్రి

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ స్వామి ప్రశంసాపత్రాలను అందజేశారు. స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల, కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోదర్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు దామచర్ల సత్య, షేక్ రియాజ్, విజయకుమార్, జేసీ గోపాలకృష్ణతో కలిసి మంత్రి ఈ సర్టిఫికెట్లను అందజేశారు. జిల్లా అధికారుల విభాగంలో టీసీహెచ్ ఓబులేషు(డీఆర్వో), కే శ్రీధర్ రెడ్డి(స్పెషల్ డిప్యూటీ కలెక్టర్), జీ.జోసెఫ్‌కుమార్(డ్వామా పీడీ), డాక్టర్ బి.రవి(పశుసంవర్ధకశాఖ), ఎ.కిరణ్‌కుమార్(డీఈవో), ఎస్. పద్మశ్రీ(పౌరసరఫరాల శాఖ), ఎం.వెంకటేశ్వరరావు(ఈడీ బీసీ కార్పొరేషన్), పీ శ్రీమన్నారాయణ(స్టెప్‌సీఈవో), డాక్టర్ టి.వెంకటేశ్వర్లు(వైద్యశాఖ), కే వెంకటేశ్వర్లు(విద్యుత్‌శాఖ ఎస్‌ఈ)లు ప్రశంసాపత్రాలను అందుకున్నారు. డి.బాలశంకరరావు(ఆర్‌డబ్ల్యూఎస్), ఎ.జగన్నాథరావు(డీడీట్రెజరీ), కే హరికృష్ణ(మార్క్‌ఫెడ్), కే గౌస్‌బాషా(సర్వే), పి. శ్రీహరి(మెప్మా పీడీ), పి. వరుణారెడ్డి(జైలు అడిషనల్ సూపరింటెండెంట్), టి.నారాయణ(డీఆర్‌డీఏ), ఎస్.శ్రీనివాసరావు(వ్యవసాయశాఖ), జి.బలసుబ్రహ్మణ్యం(యోగా ట్రైనర్), డాక్టర్ భీమనాథ్(ఆయూష్), ఎం.వెంకట శివరామిరెడ్డి(ఎస్‌డీసీ కంభం యూనిట్), బి.చిరంజీవి(జడ్పీ సీఈవో), డి. రమేష్(ఎల్‌డీఎం), టి.రాజశేఖర్(మైన్స్), టి. రవి(కలెక్టరేట్ ఏవో)లు ప్రశంసాపత్రాలను అందుకున్నారు. రెవెన్యూశాఖలో 83 మంది, పోలీస్‌శాఖలో 36 మంది, హౌసింగ్‌లో 8 మంది, వ్యవసాయ, పశుసంవర్ధకశాఖ, రవాణాశాఖలో ఒక్కో శాఖలో ఏడుగురి చొప్పున ప్రశంసాపత్రాలు అందజే శారు. జిల్లా పరిషత్‌లో 15 మంది, డీసీహెచ్‌ఎస్‌లో 9 మంది, జిల్లా పంచాయతీరాజ్‌లో 8 మంది, వైద్యఆరోగ్యశాఖలో 19 మంది, డీఆర్‌డీఏలో 13 మంది, డ్వామాలో 13మందికి, ప్రభుత్వ జనరల్ హాస్పటల్‌లో 9 మందికి, ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్‌లో 9 మంది, సోషల్ వెల్ఫేర్‌లో 24 మందికి, సర్వేశాఖలో 14 మందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. మిగిలిన శాఖల్లో ఒకటి నుంచి ఏడుగురులోపు ఆయా శాఖల ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు.


మంత్రి స్వామి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న డీఆర్వో ఓబులేషు, పక్కన కలెక్టర్ ఎస్పీ, జేసీ


మంత్రి స్వామి చేతుల మీదుగా అవార్డులు అందుకుంటున్న కే శ్రీధర్ రెడ్డి(స్పెషల్ డిప్యూటీకలెక్టర్), జీ జోసెఫ్‌కుమార్(డ్వామా పీడీ), డాక్టర్ బి. రవి(పశుసంవర్ధకశాఖ), ఏ కిరణ్‌కుమార్(డీఈవో), ఎస్ పద్మశ్రీ(పౌరసరఫరాలశాఖ), ఎం వెంకటేశ్వరరావు(ఈడీ బీసీ కార్పొరేషన్), పీ శ్రీమన్నారాయణ(స్టెప్ సీఈవో), డాక్టర్ టీ వెంకటేశ్వర్లు(వైద్యశాఖ), కే వెంకటేశ్వర్లు(విద్యుత్‌శాఖ ఎస్‌ఈ), డీ బాలశంకరరావు(ఆర్‌డబ్ల్యూఎస్),ఏ జగన్నాథరావు(డీడీట్రెజరీ), పీ శ్రీహరి(మెప్మా పీడీ), టీ నారాయణ(డీఆర్‌డీఏ), ఎస్ శ్రీనివాసరావు(వ్యవసాయశాఖ), బీ చిరంజీవి(జడ్పీ సీఈవో)


మంత్రి, కలెక్టర్‌తో ఉత్తమ పతకాలు అందుకున్న పోలీస్ అధికారులు

పోలీసులకు ఉత్తమ సేవా పతకాలు అందజేత

ఒంగోలు క్రైం, ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి) : విధి నిర్వహణలో ఉత్తమసేవలు అందించిన పోలీసు అధికారులకు మంత్రి స్వామి చేతుల మీదుగా పతకాలు అందజేశారు. ఉత్తమ సేవ పతకం అందుకున్న వారిలో దర్శి డీఎస్పీ బి.లక్ష్మీనారాయణ, హెడ్‌కానిస్టేబుల్ కె.వెంకటమోహన్‌రావు, సేవా పతకం అందుకున్నవారిలో ఏఆర్ ఎస్పీ అశోక్‌బాబు, ఏఆర్ ఎస్సైలు కె.వెంకట శివసుబ్బారావు, ఎన్.రామచంద్రరావు, ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లు డి.శివనాయక్, ఆర్.వెంకట శంకరబాబు, మహిళ ఎస్సైలు ఎన్.చంద్రలీల, ఎం.నాగలక్ష్మి, ఏఎస్సైలు ఖాదర్‌మొహిద్దీన్, మహబూబ్ బాషాలు ఉన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల వారసులకు సత్కారం

ఒంగోలు కలెక్టరేట్ : స్వాతంత్ర్య సమరయోధుల వారసులను అతిథులు సత్కరించారు. టంగుటూరి ప్రకాశం పంతులు మునిమనమడు సంతోష్‌కుమార్, గంగవరపు సుబ్బారావు, దాసరి నాగసులోచన, కరవది వెంకటేశ్వర్లు కుమార్తె కే సుబ్బలక్ష్మి, శేషగిరిలను సత్కరించారు. ఆర్మీలో విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ చేసిన వివిధ హోదాల్లో ఉద్యోగులను మంత్రి స్వామి సత్కరించారు.


స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న అతిథులు


ప్రశంసాపత్రాలు అందుకుంటున్న మధుసూదనరావు, చిరంజీవి

ప్రశంసాపత్రాలను అందుకున్న తహసీల్దార్లు

ఒంగోలు కలెక్టరేట్ : విశిష్టసేవలు అందించిన పలువురు తహసీల్దార్లు అతిథుల నుంచి ప్రశంసాపత్రాలను అందుకున్నారు. కలెక్టరేట్ ఏవో రవి, మధుసూదనరావు(ఒంగోలుఅర్బన్),ఎస్.శ్రీనివాసరావు(కొండపి), ఆర్.బ్రహ్మయ్య(చీమకుర్తి), ఎల్.లక్ష్మీనారాయణ (ముండ్లమూరు), ఎస్,ఉషారాణి(పీసీపల్లి), ఎ.సురేష్(కేకేమిట్ల), యు పుల్లారావు(పొన్నలూరు), కే చిరంజీవి(మార్కాపురం), డి.భాగ్యలక్ష్మీ(కొమరోలు), కేకిరణ్(కంభం)లు ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

ప్రజాప్రతినిధులు, అధికారులకు కలెక్టర్ విందు

ఒంగోలు కలెక్టరేట్ : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాత్రి కలెక్టర్ బంగ్లాలో కలెక్టర్ అన్సారియా ఎట్ హోం ఇచ్చారు. మంత్రి స్వామి, ఎంపీ మాగుంట, ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, విజయకుమార్, ఉగ్రనరసింహారెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, 20సూత్రాల పథకం కమిటీ చైర్మన్ లంకా దినకర్, మాల కార్పొరేషన్ చైర్మన్ విజయకుమార్, ఇన్‌చార్జులు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఎరిక్షన్‌బాబు, జేసీ గోపాలకృష్ణ, డీఆర్వో చినఓబులేషు, ఆర్డీవో లక్ష్మీప్రసన్నతో పాటు పలుశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.కలెక్టర్ విందు ఇచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.


మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులకు విందు ఇచ్చిన కలెక్టర్


ద్వితీయస్థానం పొందిన సంక్షేమ పథకాల శకటం

జిల్లా పోలీసు కార్యాలయంలో వేడుకలు

ఒంగోలు క్రైం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి) : జిల్లా పోలీసు కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో జాతీయ జెండాను ఎస్పీ ఏఆర్.దామోదర్ మువ్వన్నెల జెండాను వేగరవేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ఆర్.శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, నాగరాజు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఏవో రామోహనరావు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా జైలులో...

జిల్లా జైలులో సూపరింటెండెంట్ వరుణారెడ్డి జాతీయపతాకాన్ని ఎగురవేశారు. ఈసందర్భంగా వరుణారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

ఎక్సైజ్ శాఖలో అధికారులకు సత్కారం

ఒంగోలు క్రైం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : ఎక్సైజ్ శాఖలో పనిచేస్తూ అత్యుత్తమ సేవలు అందించిన వారికి రాష్ట్ర ఎక్సైజ్ కార్యాలయంలో పురస్కారాలను అందించారు. శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య వేడుకలలో మంగళగిరిలోని శాఖ కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లాకు చెందిన అధికారులను సత్కరించారు. ఈ పురస్కారాలను ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్‌కుమార్, డైరెక్టర్ రాహుల్‌దేవ్‌శర్మలు అందజేశారు. పురస్కారాలు అందుకున్న వారిలో జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్.ఆయేషా బేగం, మార్కాపురం సీఐ వెంకటరెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ రామారావు, డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ రమేష్‌లు ఉన్నారు.


ఎక్సైజ్ శాఖ కమిషనర్ నుంచి అవార్డు అందుకుంటున్న జిల్లా అధికారి ఆయేషా బేగం

కొండపి టీడీపీలో జోష్

నేడు కర్నా బాధ్యతల స్వీకరణ
సింగరాయకొండలో భారీ ఏర్పాట్లు
తరలిరానున్న టీడీపీ శ్రేణులు

ఆంధ్రజ్యోతి, ఒంగోలు : కొండపి నియోజకవర్గ టీడీపీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టీడీపీ రాష్ట్ర నాయకత్వం.. గతంలో పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించి నామినేటెడ్ పదవులు కట్టబెట్టారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో.. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన వారిలో ఎమ్మెల్యే స్వామికి మంత్రి పదవిని కట్టబెట్టగా, అదే నియోజకవర్గానికి చెందిన దామచర్ల సత్య, నూకసాని బాలాజీలకు కార్పొరేషన్ పదవులు కేటాయించిన విషయం తెలిసిందే. కింది స్థాయి పదవుల కేటాయింపులో స్థానిక నాయకత్వం అదే పంథాను అనుసరించింది. కొండపి వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవిని పొన్నలూరు మండలానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు కర్నా కోటిరెడ్డి సతీమణి తిరుపతమ్మకు కేటాయించటాన్ని ఉదాహరణగా చెప్పుకోవచ్చు. పొన్నలూరు మండలం, భైరెడ్డిపాలేనికి చెందిన కోటిరెడ్డి 30 ఏళ్ల క్రితం కాంగ్రెస్ నుంచి టీడీపీలోకి చేరారు. 1994కు ముందే టీడీపీలోకి వచ్చిన ఆయన.. అధికారంలో ఉన్నా లేకపోయినా పార్టీలో చురుకైన పాత్ర పోషించారు. మండల పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. స్వగ్రామంలో ఒకసారి ఆయన, మరోసారి ఆయన తల్లి సర్పంచ్‌గా పనిచేశారు. ఒక పర్యాయం ఎంపీటీసీగా ఆయన పనిచేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా వెనక్కు తగ్గకుండా పార్టీ మద్దతు అభ్యర్థిగా తన భార్యను సర్పంచ్ పదవికి పోటీలో నిలిపి పోరాడారు. ఒకానొక దశలో మండలంలోని రెడ్డి సామాజిక వర్గీయులంతా జగన్‌కు మద్దతుగా వైసీపీలోకి రావాలని ఒత్తిడి చేసినా టీడీపీని వీడేదిలేదంటూ ఆ పార్టీలో పనిచేస్తున్నారు. ఈ క్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి మహిళకు రిజర్వు కాగా కోటిరెడ్డి సతీమణి తిరుపతమ్మను ఎంపికచేయగానే యావత్తు పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశాయి. ఈ విషయంతో మంత్రి స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యాలు తీసుకున్న నిర్ణయానికి యావత్తూ నియోజకవర్గంలోని పార్టీ నాయకత్వం జేజేలు తెలుపుతోంది. శనివారం సాయంత్రం 4 గంటలకు సింగరాయకొండలో ప్రదర్శన నిర్వహించి, అనంతరం జూనియర్ కాలేజీ ఆవరణలో బహిరంగ సభ జరుగుతుంది. సభలో పాల్గొనేందుకు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, స్వామి, గొట్టిపాటి రవితో పాటు రోడ్లు, భవనాలశాఖ మంతి జనార్దన్‌రెడ్డి, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఎమ్మెల్యేలు హాజరవుతున్నారు.

ఒంగోలులో పుస్తక మహోత్సవం ప్రారంభం

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలులో పుస్తక ప్రియులకు పండుగ వాతావరణంలో తీసుకొస్తూ మూడో ఒంగోలు పుస్తక మహోత్సవం శుక్రవారం స్థానిక పీవీఆర్ పాఠశాల అవరణలో ప్రారంభమైంది. ఈ పుస్తక మహోత్సవాన్ని మంత్రి స్వామి ప్రారంభించారు. పుస్తక ప్రదర్శనలో 550కిపైగా ప్రచురణకర్తల నుంచి 50వేలకు పైగా పుస్తకాల శీర్షికలు అందుబాటులో ఉంచారు. పుస్తక పఠనంపై ప్రముఖులు మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒంగోలులో పుస్తకమహోత్సవాన్ని ఏర్పాటు చేయడంపై నిర్వాహకులను అభినందించారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ఢిల్లీలో జరిగే పుస్తకవిడుదల కార్యక్రమాలు తనకు ఎప్పుడు థ్రిల్లింగ్‌గా అనిపిస్తాయన్నారు. కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నగరంలోని మునిసిపల్ పాఠశాలల విద్యార్థులందరిని ఈ పుస్తక మహోత్సవానికి తెచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. శాసనసభ్యుడు జనార్దన్, ఎమ్మెల్యే పోతుల సునీత, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, ప్రజానాట్య మండలి నేత నల్లూరి వెంకటేశ్వర్లు, గ్రంథాలయాల శాఖ డైరెక్టర్ కృష్ణమోహన్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, ప్రజాశక్తి బుక్ హౌస్ జనరల్ మేనేజర్, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షుడు లక్ష్మయ్య, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ జనరల్ మేనేజర్, విజయవాడ బుక్‌ఫెస్టివల్ సొసైటీ కార్యదర్శి మనోహర్‌నాయుడులు ఉన్నారు. అనంతరం మాదాల రంగారావు సాహిత్య వేదికపై వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు తమను ప్రభావితం చేసిన పుస్తకాలపై మాట్లాడారు. ఈ చర్చా కార్యక్రమం పుస్తక ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది.


పుస్తక మహోత్సవాన్ని ప్రారంభిస్తున్న మంత్రి స్వామి, ఎంపీ మాగుంట, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ఎమ్మెల్సీ సునీత తదితరులు

ఇంజనీరింగ్ అడ్మిషన్లలో పేస్ ఫస్ట్

ఒంగోలు విద్య, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఏపీఈఏపీసెట్-25 ఇంజనీరింగ్ అడ్మిషన్లలో ఒంగోలులోని పేస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రథమస్థానంలో నిలిచింది. కన్వీనర్ కోటాలో 92శాతం అడ్మిషన్లతో తమ కళాశాల అగ్రస్థానంలో నిలిచినట్లు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ తెలిపారు. రెండవ విడత కన్వీనర్ కోటా సీట్ల కేటాయింపు గురువారం రాత్రి ప్రకటించారు. తమ కళాశాలలో కన్వీనర్ కోటాలో 1104 సీట్లు ఉండగా 1011 సీట్లుభర్తీ అయినట్లు ఆయన తెలిపారు. తమ కళాశాలను ఎంపిక చేసుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్య శిక్షణ తరగతులు మొదటి సంవత్సరం నుంచే నిర్వహించి అత్యధిక ప్యాకేజీతో ఉద్యోగాలకు ఎంపికయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. కళాశాలను అడ్మిషన్లలో అగ్రగామిగా నిలిపినందుకు అధ్యాపకులు శ్రీధర్‌కు బొకే ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ చేసి వేడుకలు నిర్వహించారు.


శ్రీధర్‌కు బొకే ఇచ్చి అభినందనలు తెలుపుతున్న అధ్యాపకులు

విద్యార్థులకు ఎన్ఆర్ఐ చేయూత

జరుగుమల్లి (కొండపి), ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా చీమకుర్తి మండలం కెవీపాలెం గ్రామానికి చెందిన నల్సాఫ్ట్ సాఫ్ట్‌వేర్ అధినేత ఎన్నారై నల్లూరి వెంకటశేషయ్య మండలంలోని 18 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు లక్షన్నర రూపాయల విలువైన నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ఎరైజర్లు, స్కేల్స్, షార్ప్‌నర్స్, ప్లాస్టిక్ బాక్సులు శుక్రవారం అందజేశారు. దాత తరుపున రెడ్డిపాలెం స్కూల్ ఉపాధ్యాయుడు పిడికిటి వెంకటేశ్వర్లు ఆయా స్కూళ్ల హెచ్ఎంల ద్వారా పంపిణీ చేశారు.



విద్యా సామగ్రిని అందజేస్తున్న వెంకటేశ్వర్లు

ఆకట్టుకున్న భక్త ప్రహ్లాద

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): నందమూరి తారకరామారావు కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భక్త ప్రహ్లాద నాటకం విశేషంగా ఆకట్టుకుంది. ఒంగోలులోని సీవీఎన్ రీడింగ్‌రూము ఆవరణలో ఆదివారం రాత్రి నంది అవార్డు గ్రహిత, నాటక రచయిత ఎస్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగింది. అంతకు ముందు జరిగిన సభలో ప్రజానాట్య మండలి రాష్ట్ర నాయకుడు నల్లూరి వెంకటేశ్వర్లు(అన్న), మాజీ ఎమ్మెల్యే ఈదర హరిబాబు, మండవ మురళీకృష్ణ, పొన్నూరి వెంకటశ్రీనివాసులు, కామేపల్లి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు. అనంతరం ప్రదర్శించిన నాటిక విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో నాటక నిర్వహకుడు సూద నగుంట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలి

● వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం

ఒంగోలు(రూరల్), ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. శుక్రవారం ఒంగోలులోని ఆచార్య రంగాభవన్‌లో భారత రాజ్యాంగంపై కనీస అవగాహన సదస్సు, వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షుడు చుండూరి రంగారావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ మాడుభూషి శ్రీధరాచార్యులు మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై చాలా మందికి కనీస అవగాహన కూడా లేదని చెప్పారు. డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, స్వాతంత్ర్యం కల్పించేలా రాజ్యాంగం రూపొందించారన్నారు. అయితే పాలకులు తమకు ఇష్టం వచ్చినట్లు సవరణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు పాఠ్యాంశంగా చేర్చాలన్నారు. దీనివల్ల ప్రజల్లో ప్రశ్నించేతత్వం వస్తుందని, అప్పుడే చట్టాలు తప్పనిసరిగా పని చేస్తాయన్నారు. అనంతరం వక్తృత్వ పోటీల విజేతలకు మెమెంటోలు, ప్రశంసాపత్రాలు, నగదును అందజేశారు. కార్యక్రమంలో చుంచు శేషయ్య, పేలప్రోలు రామకృష్ణపరమహంస, వీరారెడ్డి, పోలవరపు వెంకట్రామయ్య, ఎల్.రాజశేఖర్, చావలి సుధాకర్, పంగులూరి గోవిందయ్య, సంకు మనోరమ, మంచినేని మాధవి, జంగాల కోటి, జార్జి, భీమవరపు సుబ్బారావు, ఎస్ఏ.సలార్, మారెపల్లి సూర్యకుమారి, సైదా, ప్రొఫెసర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

జరుగుమల్లి (కొండపి), ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): శ్రావణ శుక్రవారం సందర్భంగా కామేపల్లి పోలేరమ్మ ఆలయంలో శుక్రవారం ఉదయం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక వరలక్ష్మి వ్రతం ఆచరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. తర్వాత పల్లకీ సేవ చేసి ఆలయం చుట్టూ అమ్మవారిని ఊరేగించారు.

- కొండపిలోని సంతాన వేణు గోపాలస్వామి ఆలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీవ్రతాన్ని మహిళలు నిర్వహించారు.

సాంస్కృతిక కార్యక్రమాలు అదరహో..!


ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో విద్యార్థులు ప్రదర్శిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

పాల్గొన్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ తోపాటు కార్పొరేషన్ చైర్మన్

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశ ఔన్నత్యాన్ని ప్రతిబింబించాయి. డ్రీమ్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ఆపరేషన్ సిందూర్, బిట్రగుంట కేజీబీవీ విద్యార్థులు ప్రదర్శించిన నమోనమో భారతభూమి నృత్యానికి ప్రథమ బహుమతి లభించగా.. గుంటూరు ఆక్స్‌ఫర్డ్ స్కూలు విద్యార్థులు థీమ్ సాంగ్‌కు, ఆలకూరపాడు జడ్పీ హైస్కూలు విద్యార్థులు ప్రదర్శించిన ఇదే మనభారతం నృత్యానికి ద్వితీయ బహుమతి లభించింది. శ్రీసరస్వతి కాలేజీ విద్యార్థులు ప్రదర్శించిన సైనికా ఓ సైనికా నృత్యానికి, సూర్య ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన దేశమంటే మట్టికాదు అనే నృత్యానికి తృతీయ బహుమతి లభించింది. పేస్ కాలేజీ విద్యార్థుల నృత్యానికి కన్సొలేషన్ బహుమతులు లభించింది. మంత్రి స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు.

● ఆకట్టుకున్న శకటాలు

ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలు శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను ఏర్పాటుచేసిన శకటాల్లో వ్యవసాయ అనుబంధ శాఖల శకటానికి ప్రథమ బహుమతి లభించగా, సంక్షేమశాఖలు, వైద్య ఆరోగ్యశాఖ శకటానికి ద్వితీయ బహుమతి, జిల్లా విద్యాశాఖ శకటానికి తృతీయ బహుమతి లభించింది. స్త్రీశిశు సంక్షేమశాఖ, జిల్లాపంచాయతీ, జిల్లా పరిషత్, ఆర్‌డబ్ల్యూఎస్, డ్వామా, ఐసీడీఎస్, ఆర్టీసీ శాఖలు తమ శకటాల ద్వారా ఆయా శాఖల్లో అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ నిర్వహించారు.

● స్టాల్స్‌ను సందర్శించిన మంత్రి స్వామి

వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జిల్లా మంత్రి డాక్టర్ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోదర్‌లు సందర్శించారు. మెప్మా, ఆర్‌డబ్ల్యూఎస్, ఐసీడీఎస్, వ్యవసాయశాఖ, విద్యాశాఖ, ఉద్యాన, ఏపీఎంఐపీ, జలవనరులశాఖ, మత్స్యశాఖ, అటవీశాఖ, పరిశ్రమలశాఖ, గనులశాఖ, పశుసంవర్థకశాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ చూపరులను ఆకట్టుకున్నాయి.

465 మందికి ప్రశంసాపత్రాలను అందజేసిన మంత్రి

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ స్వామి ప్రశంసాపత్రాలను అందజేశారు. స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల, కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోదర్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు దామచర్ల సత్య, షేక్ రియాజ్, విజయకుమార్, జేసీ గోపాలకృష్ణతో కలిసి మంత్రి ఈ సర్టిఫికెట్లను అందజేశారు. జిల్లా అధికారుల విభాగంలో బీసీహెచ్ ఓబులేషు(డీఆర్వో), కే శ్రీధర్ రెడ్డి(స్పెషల్ డిప్యూటీ కలెక్టర్), జీ.జోసెఫ్‌కుమార్(డ్వామా పీడీ), డాక్టర్ బి.రవి(పశుసంవర్థకశాఖ), ఎ.కిరణ్‌కుమార్(డీఈవో), ఎస్. పద్మశ్రీ(పౌరసరఫరాల శాఖ), ఎం.వెంకటేశ్వరరావు(ఈడీ బీసీ కార్పొరేషన్), పీ శ్రీమన్నారాయణ(స్టెప్‌సీఈవో), డాక్టర్ టి.వెంకటేశ్వర్లు(వైద్యశాఖ), కే వెంకటేశ్వర్లు(విద్యుత్‌శాఖ ఎస్‌ఈ)లు ప్రశంసాపత్రాలను అందుకున్నారు. డి.బాలశంకరరావు(ఆర్‌డబ్ల్యూఎస్), ఎ.జగన్నాధరావు(డీడీట్రెజరీ), కే హరికృష్ణ(మార్క్‌ఫెడ్), కే గౌస్‌బాషా(సర్వే), పి. శ్రీహరి(మెప్మా పీడీ), పి. వరుణారెడ్డి(జైలు అడిషనల్ సూపరింటెండెంట్), టి.నారాయణ(డీఆర్‌డీఏ), ఎస్.శ్రీనివాసరావు(వ్యవసాయశాఖ), జి.బలసుబ్రహ్మణ్యం(యోగా ట్రైనర్), డాక్టర్ భీమనాథ్(ఆయూష్), ఎం.వెంకట శివ రామిరెడ్డి(ఎస్‌డీసీ కంభం యూనిట్), బి.చిరంజీవి(జడ్పీ సీఈవో), డి. రమేష్(ఎల్‌డీఎం), టి.రాజశేఖర్(మైన్స్), టి. రవి(కలెక్టరేట్ ఏవో)లు ప్రశంసాపత్రాలను అందుకున్నారు. రెవెన్యూశాఖలో 83 మంది, పోలీస్‌శాఖలో 36 మంది, హౌసింగ్‌లో 8 మంది, వ్యవసాయ, పశుసంవర్థకశాఖ, రవాణాశాఖలో ఒక్కో శాఖలో ఏడుగురి చొప్పున ప్రశంసాపత్రాలు అందజేశారు. జిల్లా పరిషత్‌లో 15 మంది, డీసీహెచ్‌ఎస్‌లో 9 మంది, జిల్లా పంచాయతీరాజ్‌లో 8 మంది, వైద్యఆరోగ్యశాఖలో 19 మంది, డీఆర్‌డీఏలో 13 మంది, డ్వామాలో 13మందికి, ప్రభుత్వ జనరల్ హాస్పటల్‌లో 9 మందికి, ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్‌లో 9 మంది, సోషల్ వెల్ఫేర్‌లో 24 మందికి, సర్వేశాఖలో 14 మందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. మిగిలిన శాఖల్లో ఒకటి నుంచి ఏడుగురులోపు ఆయా శాఖల ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు.


మంత్రి స్వామి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న డీఆర్వో ఓబులేషు, పక్కన కలెక్టర్ ఎస్పీ, జేసీ


మంత్రి స్వామి చేతుల మీదుగా అవార్డులు అందుకుంటున్న కే శ్రీధర్ రెడ్డి(స్పెషల్ డిప్యూటీకలెక్టర్), జీ జోసెఫ్‌కుమార్(డ్వామా పీడీ), డాక్టర్ బి. రవి(పశుసంవర్థకశాఖ), ఏ కిరణ్‌కుమార్(డీఈవో), ఎస్ పద్మశ్రీ(పౌరసరఫరాలశాఖ), ఎం వెంకటేశ్వరరావు(ఈడీ బీసీ కార్పొరేషన్), పీ శ్రీమన్నారాయణ(స్టెప్ సీఈవో), డాక్టర్ టీ వెంకటేశ్వర్లు(వైద్యశాఖ), కే వెంకటేశ్వర్లు(విద్యుత్‌శాఖ ఎస్‌ఈ), డీ బాలశంకరరావు(ఆర్‌డబ్ల్యూఎస్),ఏ జగన్నాధరావు(డీడీట్రెజరీ), పీ శ్రీహరి(మెప్మా పీడీ), టీ నారాయణ(డీఆర్‌డీఏ), ఎస్ శ్రీనివాసరావు(వ్యవసాయశాఖ), బీ చిరంజీవి(జడ్పీ సీఈవో)


మంత్రి, కలెక్టర్‌తో ఉత్తమ పతకాలు అందుకున్న పోలీస్ అధికారులు

పోలీసులకు ఉత్తమ సేవా పతకాలు అందజేత

ఒంగోలు క్రైం, ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి) : విధి నిర్వహణలో ఉత్తమసేవలు అందించిన పోలీసు అధికారులకు మంత్రి స్వామి చేతుల మీదుగా పతకాలు అందజేశారు. ఉత్తమ సేవ పతకం అందుకున్న వారిలో దర్శి డీఎస్పీ బి.లక్ష్మీనారాయణ, హెడ్‌కానిస్టేబుల్ కె.వెంకటమోహన్‌రావు, సేవా పతకం అందుకున్నవారిలో ఏఆర్ ఎస్పీ అశోక్‌బాబు, ఏఆర్ ఎస్సైలు కె.వెంకట శివసుబ్బారావు, ఎన్.రామచంద్రరావు, ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లు డి.శివనాయక్, ఆర్.వెంకట శంకరబాబు, మహిళ ఎస్సైలు ఎన్.చంద్రలీల, ఎం.నాగలక్ష్మి, ఏఎస్సైలు ఖాదర్‌మొహిద్దీన్, మహబూబ్ బాషాలు ఉన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల వారసులకు సత్కారం

ఒంగోలు కలెక్టరేట్ : స్వాతంత్ర్య సమరయోధుల వారసులను అతిథులు సత్కరించారు. టంగుటూరి ప్రకాశం పంతులు మునిమనమడు సంతోష్‌కుమార్, గంగవరపు సుబ్బారావు, దాసరి నాగసులోచన, కరవది వెంకటేశ్వర్లు కుమార్తె కే సుబ్బలక్ష్మీ, శేషగిరిలను సత్కరించారు. ఆర్మీలో విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ చేసిన వివిధ హోదాల్లో ఉద్యోగులను మంత్రి స్వామి సత్కరించారు.


స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న అతిథులు


ప్రశంసాపత్రాలు అందుకుంటున్న మధుసూదనరావు, చిరంజీవి

ప్రశంసాపత్రాలను అందుకున్న తహసీల్దార్లు

ఒంగోలు కలెక్టరేట్ : విశిష్టసేవలు అందించిన పలువురు తహసీల్దార్లు అతిథుల నుంచి ప్రశంసాపత్రాలను అందుకున్నారు. కలెక్టరేట్ ఏవో రవి, మధుసూదనరావు(ఒంగోలుఅర్బన్),ఎస్.శ్రీనివాసరావు(కొండపి), ఆర్.బ్రహ్మయ్య(చీమకుర్తి), ఎల్.లక్ష్మీనారాయణ (ముండ్లమూరు), ఎస్.ఉషారాణి(పీసీపల్లి), ఎ.సురేష్(కేకేమిట్ల), యు పుల్లారావు(పొన్నలూరు), కే చిరంజీవి(మార్కాపురం), డి.భాగ్యలక్ష్మీ(కొమరోలు), కేకిరణ్(కంభం)లు ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

ప్రజాప్రతినిధులు, అధికారులకు కలెక్టర్ విందు

ఒంగోలు కలెక్టరేట్ : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాత్రి కలెక్టర్ బంగ్లాలో కలెక్టర్ అన్సారియా ఎట్ హోం ఇచ్చారు. మంత్రి స్వామి, ఎంపీ మాగుంట, ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, విజయకుమార్, ఉగ్రనరసింహారెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, 20సూత్రాల పథకం కమిటీ చైర్మన్ లంకా దినకర్, మాల కార్పొరేషన్ చైర్మన్ విజయకుమార్, ఇన్‌చార్జులు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఎరిక్షన్‌బాబు, జేసీ గోపాలకృష్ణ, డీఆర్వో చినఓబులేషు, ఆర్డీవో లక్ష్మీప్రసన్నతో పాటు పలుశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.కలెక్టర్ విందు ఇచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.


మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులకు విందు ఇచ్చిన కలెక్టర్



ద్వితీయస్థానం పొందిన సంక్షేమ పథకాల శకటం

జిల్లా పోలీసు కార్యాలయంలో వేడుకలు

ఒంగోలు క్రైం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి) : జిల్లా పోలీసు కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో జాతీయ జెండాను ఎస్పీ ఏఆర్.దామోదర్ మువ్వన్నెల జెండాను వేగరవేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ఆర్.శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, నాగరాజు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఏవో రామోహనరావు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా జైలులో...

జిల్లా జైలులో సూపరింటెండెంట్ వరుణారెడ్డి జాతీయపతాకాన్ని ఎగురవేశారు. ఈసందర్భంగా వరుణారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

ఎక్సైజ్ శాఖలో అధికారులకు సత్కారం

ఒంగోలు క్రైం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : ఎక్సైజ్ శాఖలో పనిచేస్తూ అత్యుత్తమ సేవలు అందించిన వారికి రాష్ట్ర ఎక్సైజ్ కార్యాలయంలో పురస్కారాలను అందించారు. శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య వేడుకలలో మంగళగిరిలోని శాఖ కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లాకు చెందిన అధికారులను సత్కరించారు. ఈ పురస్కారాలను ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్‌కుమార్, డైరెక్టర్ రాహుల్‌దేవ్‌శర్మలు అందజేశారు. పురస్కారాలు అందుకున్న వారిలో జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్.ఆయేషా బేగం, మార్కాపురం సీఐ వెంకటరెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ రామారావు, డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ రమేష్‌లు ఉన్నారు.


ఎక్సైజ్ శాఖ కమిషనర్ నుంచి అవార్డు అందుకుంటున్న జిల్లా అధికారి ఆయేషా బేగం

కొండపి టీడీపీలో జోష్

నేడు కర్నా బాధ్యతల స్వీకరణ
సింగరాయకొండలో భారీ ఏర్పాట్లు
తరలిరానున్న టీడీపీ శ్రేణులు

ఆంధ్రజ్యోతి, ఒంగోలు : కొండపి నియోజకవర్గ టీడీపీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టీడీపీ రాష్ట్ర నాయకత్వం.. గతంలో పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించి నామినేటెడ్ పదవులు కట్టబెట్టారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో.. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన వారిలో ఎమ్మెల్యే స్వామికి మంత్రి పదవిని కట్టబెట్టగా, అదే నియోజకవర్గానికి చెందిన దామచర్ల సత్య, నూకసాని బాలాజీలకు కార్పొరేషన్ పదవులు కేటాయించిన విషయం తెలిసిందే. కింది స్థాయి పదవుల కేటాయింపులో స్థానిక నాయకత్వం అదే పంథాను అనుసరించింది. కొండపి వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవిని పొన్నలూరు మండలానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు కర్నా కోటిరెడ్డి సతీమణి తిరుపతమ్మకు కేటాయించటాన్ని ఉదాహరణగా చెప్పుకోవచ్చు. పొన్నలూరు మండలం, బైరెడ్డి పాలేనికి చెందిన కోటిరెడ్డి 30 ఏళ్ల క్రితం కాంగ్రెస్ నుంచి టీడీపీలోకి చేరారు. 1994కు ముందే టీడీపీలోకి వచ్చిన ఆయన.. అధికారంలో ఉన్నా లేకపోయినా పార్టీలో చురుకైన పాత్ర పోషించారు. మండల పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. స్వగ్రామంలో ఒకసారి ఆయన, మరోసారి ఆయన తల్లి సర్పంచ్‌గా పనిచేశారు. ఒక పర్యాయం ఎంపీటీసీగా ఆయన పనిచేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా వెనక్కు తగ్గకుండా పార్టీ మద్దతు అభ్యర్థిగా తన భార్యను సర్పంచ్ పదవికి పోటీలో నిలిపి పోరాడారు. ఒకానొక దశలో మండలంలోని రెడ్డి సామాజిక వర్గీయులంతా జగన్‌కు మద్దతుగా వైసీపీలోకి రావాలని ఒత్తిడి చేసినా టీడీపీని వీడేదిలేదంటూ ఆ పార్టీలో పనిచేస్తున్నారు. ఈ క్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి మహిళకు రిజర్వు కాగా కోటిరెడ్డి సతీమణి తిరుపతమ్మను ఎంపికచేయగానే యావత్తు పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశాయి. ఈ విషయంతో మంత్రి స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యాలు తీసుకున్న నిర్ణయానికి యావత్తూ నియోజకవర్గంలోని పార్టీ నాయకత్వం జేజేలు తెలుపుతోంది. శనివారం సాయంత్రం 4 గంటలకు సింగరాయకొండలో ప్రదర్శన నిర్వహించి, అనంతరం జూనియర్ కాలేజీ ఆవరణలో బహిరంగ సభ జరుగుతుంది. సభలో పాల్గొనేందుకు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, స్వామి, గొట్టిపాటి రవితో పాటు రోడ్డు, భవనాలశాఖ మంత్రి జనార్దన్‌రెడ్డి, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఎమ్మెల్యేలు హాజరవుతున్నారు.

ఒంగోలులో పుస్తక మహోత్సవం ప్రారంభం

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలులో పుస్తక ప్రియులకు పండుగ వాతావరణంలో తీసుకొస్తూ మూడో ఒంగోలు పుస్తక మహోత్సవం శుక్రవారం స్థానిక పీవీఆర్ పాఠశాల ఆవరణలో ప్రారంభమైంది. ఈ పుస్తక మహోత్సవాన్ని మంత్రి స్వామి ప్రారంభించారు. పుస్తక ప్రదర్శనలో 550కిపైగా ప్రచురణకర్తల నుంచి 50వేలకు పైగా పుస్తకాల శీర్షికలు అందుబాటులో ఉంచారు. పుస్తక పఠనంపై ప్రముఖులు మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒంగోలులో పుస్తకమహోత్సవాన్ని ఏర్పాటు చేయడంపై నిర్వాహకులను అభినందించారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ఢిల్లీలో జరిగే పుస్తకవిడుదల కార్యక్రమాలు తనకు ఎప్పుడు థ్రిల్లింగ్‌గా అనిపిస్తాయన్నారు. కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నగరంలోని మునిసిపల్ పాఠశాలల విద్యార్థులందరిని ఈ పుస్తక మహోత్సవానికి తెచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. శాసనసభ్యుడు జనార్దన్, ఎమ్మెల్యే పోతుల సునీత, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, ప్రజానాట్య మండలి నేత నల్లూరి వెంకటేశ్వర్లు, గ్రంథాలయాల శాఖ డైరెక్టర్ కృష్ణమోహన్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, ప్రజాశక్తి బుక్ హౌస్ జనరల్ మేనేజర్, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షుడు లక్ష్మయ్య, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ జనరల్ మేనేజర్, విజయవాడ బుక్‌ఫెస్టివల్ సొసైటీ కార్యదర్శి మనోహర్‌నాయుడులు ఉన్నారు. అనంతరం మాదాల రంగారావు సాహిత్య వేదికపై వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు తమను ప్రభావితం చేసిన పుస్తకాలపై మాట్లాడారు. ఈ చర్చా కార్యక్రమం పుస్తక ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది.


పుస్తక మహోత్సవాన్ని ప్రారంభిస్తున్న మంత్రి స్వామి, ఎంపీ మాగుంట, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ఎమ్మెల్సీ సునీత తదితరులు

ఇంజనీరింగ్ అడ్మిషన్లలో పేస్ ఫస్ట్

ఒంగోలు విద్య, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఏపీఈఏపీసెట్-25 ఇంజనీరింగ్ అడ్మిషన్లలో ఒంగోలులోని పేస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రథమస్థానంలో నిలిచింది. కన్వీనర్ కోటాలో 92శాతం అడ్మిషన్లతో తమ కళాశాల అగ్రస్థానంలో నిలిచినట్లు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ తెలిపారు. రెండవ విడత కన్వీనర్ కోటా సీట్ల కేటాయింపు గురువారం రాత్రి ప్రకటించారు. తమ కళాశాలలో కన్వీనర్ కోటాలో 1104 సీట్లు ఉండగా 1011 సీట్లుభర్తీ అయినట్లు ఆయన తెలిపారు. తమ కళాశాలను ఎంపిక చేసుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్య శిక్షణ తరగతులు మొదటి సంవత్సరం నుంచే నిర్వహించి అత్యధిక ప్యాకేజీతో ఉద్యోగాలకు ఎంపికయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. కళాశాలను అడ్మిషన్లలో అగ్రగామిగా నిలిపినందుకు అధ్యాపకులు శ్రీధర్‌కు బొకే ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేట్ చేసి వేడుకలు నిర్వహించారు.


శ్రీధర్‌కు బొకే ఇచ్చి అభినందనలు తెలుపుతున్న అధ్యాపకులు

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా





గాంధీకి సబ్ కలెక్టర్ త్రివినాగ్ నివాళి, జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కందుల, రాచర్లలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు



తహసీల్దార్ ఆఫీస్ వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న అశోక్‌రెడ్డి



జెండాను ఎగుర వేస్తున్న న్యాయాధికారి ప్రత్యూష

గిద్దలూరు టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర ఉద్యమంలో ఎందరో మహానుభావుల ప్రాణత్యాగమే స్వాతంత్ర్యం అని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవాలను గిద్దలూరు ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మహాత్మగాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. చిన్నారులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి బెల్లంకొండ సాయిబాబా, మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంక్ చైర్మన్లు దుత్తా బాలీశ్వరయ్య, ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, మున్సిపల్ కమీషనర్ రమణబాబు, తహసిల్దార్ ఆంజనేయరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు షానేషావలి, బిజెపి నాయకులు పిడతల రమేష్‌రెడ్డి, కౌన్సిలర్లు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బీజేపీ కార్యాలయంలో పంద్రాగస్టు వేడకలను నాయకులు నిర్వహించారు.

కంభం : కంభం, అర్ధవీడు మండలాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, కార్మిక సంఘాల కార్యాలయాలలో, కంభం, కందులాపురం పంచాయతీ కార్యాలయాల్లో. రాజకీయ పార్టీ కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ కిరణ్, ఎంపీపీ చేగిరెడ్డి తులసమ్మ, అర్బన్ సీఐ మల్లికార్జున జెండాలను ఎగురవేశారు.

రాచర్ల : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి ఎంపీడీవో ఐ వెంకటేష్, ఎస్ఐ వై ఆదిశేషయ్యతోపాటు అన్ని కాలేజీలు, పాఠశాలల్లో మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి.

బేస్తవారపేట : తహసీల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, విద్యుత్, వ్యవసాయాధికారి, ప్రభుత్వ కాలేజీలు, పాటశాలల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

మార్కాపురం : సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ ముందుగా మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జెండా ఎగురవేసి విద్యార్థులకు సందేశాన్ని అందించారు. న్యాయాధికారి ఎం.శుభవాణి, వైల్డ్‌లైఫ్ డిప్యూటీ డైరెక్టర్ సందీప్ కృపాకర్, డీఎస్పీ యు.నాగరాజు జెండాలను ఎగురవేశారు.

మార్కాపురం వన్‌టౌన్ : మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిషనర్ నారాయణరావు, టీడీపీ నాయకులు వక్కలగడ్డ మల్లికార్జునరావు, వెంకటరెడ్డి, నాలి కొండయ్య, మౌలాలి పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్ : స్వాతంత్ర సమర యోధుల త్యాగాలు మరువద్దని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రాయవరంలోని అండేడ్కర్ గురుకుల పాఠశాలలో ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు.

తర్లుపాడు : తహసీల్దార్ కిషోర్ కుమార్, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మీ, ఎంఈవో డి.సుజాత, ఎస్ఐ బ్రహ్మనాయుడు జాతీయ జెండాలను ఎఎగురవేశారు.

పొదిలి : ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగిరింది. జూనియర్ సివిల్‌కోర్టులో న్యాయాధికారి వీ ప్రత్యూష, తహసీల్దార్ కృష్ణారెడ్డి, ఎంపీడీవో గుత్తా శోభన్‌బాబు, ఎస్ఐ వేమన, సీఐ వెంకటేశ్వర్లు, కమిషనర్ కేఎల్‌ఎన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇమాంసాహెబ్, ఉపాధ్యాయులు వారివారి కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు.

పెద్దారవీడు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో టీడీపీ మండల నాయకుడు గొట్టం రామనారాయణరెడ్డి, మండల కాంప్లెక్స్‌లో ఎంఆర్ఐ గోపీ జాతీయ, ప్రభుత్వ కార్యాలయాలలో ఆయా విభాగాధిపతులు, దేవరాజుగట్టులో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా కృష్ణ చైతన్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఆర్ఐ గోపీ,

ఎర్రగొండపాలెం : టీడీపీ కార్యాలయం వద్ద టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు పాల్గొన్నారు. తహసీల్దార్ మంజునాథరెడ్డి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, ఎస్ఐ చౌడయ్య, డాక్టర్ యాదిద్య, ఎంపీడీవో కిరణ్‌గౌడ్, ఎంఈవో ఆంజనేయులు, సీడీపీవో హేమలత భాస్కర్, ఏడీఏ వెంకటరమణ, కాలేజీలు, పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు.

పెద్దదోర్నాల : తహసీల్దార్ అశోక్‌రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ అధికారి హరి, కాలేజీ ప్రిన్సిపాల్స్, పాఠశాలల హెచ్‌ఎంలు జాతీయ పతాకాలను ఎగురవేశారు.

పుల్లలచెరువు : తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సంపత్‌కుమార్ ఎంపీపీ వెంకటయ్య తదితరులు వారివారి కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

త్రిపురాంతకం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ హసన్ జెండావిష్కరణ చేయగా ఎస్సై శివబసవరాజు పాల్గొన్నారు. అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి శ్రీనివాసరావు జెండాను ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎమ్మెల్యే చంద్రశేఖర్, డీఈ విజయలక్ష్మి జెండావిష్కరణ చేయగా, వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ దేవినేని చలమయ్య పాల్గొన్నారు.



జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే చంద్రశేఖర్



ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జెండాకు వందనం చేస్తున్న ఎరిక్షన్‌బాబు



గ్రామస్థులకు ప్రశంసాపత్రాలను అందిస్తున్న డీఎఫ్‌వో

వన్య ప్రాణుల సంరక్షణ అందరిదీ

- ఫారెస్ట్ డిప్యూటీ డైరెక్టర్ సందీప్
- ఏజీపాడులో నలుగురికి ప్రశంసా పత్రాలు అందజేత

ఎర్రగొండపాలెం రూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : నల్లమల అటవీ ప్రాంతాల్లో ఉండే వన్యప్రాణులను రక్షించాల్సిన బాధ్యత అందరిదని మార్కాపురం ఫారెస్టు డిప్యూటీ డైరెక్టర్ సందీప్ కృపాకర్ గుండాల అన్నారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కార్యాలయంలో జరిగిన జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 6వ తేదీన వైపాలెం మండలంలోని అమానిగుడిపాడులో పాంగొలిన్ జంతువును గుర్తించి కాపాడిన గ్రామస్థులు వైదన దివ్య కోటేశ్వరరావు, వడ్లమూడి చిన్న వెంకటేశ్వర్లు, వడ్లమూడి వెంకట సుబ్బయ్య, నాగినీడి పెద్ద వెంకటేశ్వర్లుకు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో మార్కాపురం ఎఫ్‌ఆర్‌వో పిచ్చిరెడ్డి, డీఆర్‌వోలు జి నాగరాజు, ప్రసాద్ రెడ్డి, ఏవో ఖాజా మోహిద్దీన్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

కంభం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు కోరారు. శుక్రవారం జీఆర్‌ఆర్, టీపీఆర్ కళాశాల ఆవరణలో సంఘ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంఘ నూతన కన్వీనర్‌గా షేక్ అన్వర్, కోకన్వీనర్‌గా బి.రోశయ్య ఎన్నికయ్యారు.

9 మందికి జరిమానా, జైలు

కంభం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పోలీసుస్టేషన్ పరిధిలో గురువారం రాత్రి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో దొరికిన 9 మందిని గిద్దలూరు కోర్టులో హాజరుపరచగా న్యాయాధికారి జరిమానా, జైలుశిక్ష విధించినట్లు ఎస్సై నరసింహారావు తెలిపారు. ఇద్దరికి 20 రోజుల జైలు, రూ.15వేలు జరిమానా, ఇద్దరికి 15 రోజుల జైలు, రూ.12వేల జరిమానా, ముగ్గురికి 10 రోజుల జైలు, రూ.10వేల జరిమానా, ఒకరికి 7 రోజులు జైలు, రూ.15వేల జరిమానా, మరొకరికి 5 రోజులు జైలు శిక్ష, రూ.15 వేల జరిమానా విధించినట్లు తెలిపారు.

లోక్‌అదాలత్‌ను వినియోగించుకోవాలి

గిద్దలూరు టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : సెప్టెంబరు 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు వినియోగించుకోవాలని గిద్దలూరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ న్యాయాధికారి భరత్‌చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు పరిష్కరించుకునేందుకు ఇది మార్గమని తెలిపారు.

వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు విడుదల చేయాలి

మార్కాపురం వన్‌టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు సరిపడ నిధులు వెంటనే విడుదల చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకటరావు డిమాండ్ చేశారు. స్థానిక రైతు సంఘం కార్యాలయంలో డివిజన్ రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. 2026 వరద సీజన్ నాటికి వెలిగొండ నీటిని విడుదల చేసి చంద్రబాబు మాట నిలబెట్టుకోవాలన్నారు. ఏ ప్రభుత్వం ఏర్పడినా పశ్చిమ ప్రకాశంపై తీవ్రమైన నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. నిర్వాసితులకు పరిహారం చెల్లించాలన్నారు. ఫీడర్ కెనాల్ పనులు ప్రారంభించాలన్నారు. సమావేశంలో రైతు సంఘం నాయకులు సోమయ్య, వెంకట రామిరెడ్డి, రాజాకృష్ణ, రామకృష్ణ, రమణారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు రూ.1.50లక్షల పారితోషికం



విద్యార్థులకు పారితోషికాన్ని అందచేస్తున్న దాతలు

కంభం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలం జంగంగుంట్ల పాఠశాలలో వివిధ రంగాలలో ప్రతిభ కనపరచిన పలువురు విద్యార్థులకు దాతలు రూ.1.50లక్షల పారితోషికంతోపాటు విజ్ఞానాన్ని అందించే పుస్తకాలను, యూనిఫాంలను అందచేశారు. దాతలకు ప్రధానోపాధ్యాయులు గని వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. దాతలు నెమలిదిన్నె రంగారెడ్డి యూనిఫాంలు, 10వ తరగతి పరీక్షల్లో మొదటి 3 స్థానాలు పొందిన విద్యార్థులకు రూ.5వేలు, రూ.3వేలు, రూ.2వేలను అందజేశారు. అన్నపురెడ్డి వెంకటరెడ్డి 10వ తరగతిలో మొదటి స్థానం వచ్చిన ఇద్దరికి రూ.10వేల చొప్పున అందచేశారు. సబ్బసాని వెంకటరెడ్డి రూ.60వేలు విలువ చేసే డైరీలు, తెలుగు, హిందీ, ఇంగ్లీషు కాపీ రైటింగ్ పుస్తకాలను అందచేశారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ బి.శ్రీనివాసులు, గ్రామసర్పంచ్ ఎం.సుజాత, రామలింగయ్య, ఆవులయ్య, వీరయ్య, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

అత్యుత్తమ ప్రతిభ కనబరచండి

రాచర్ల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : ఇష్టంతో కష్టపడి చదివి భవిష్యత్‌లో గొప్ప బహుమతులకు అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని టీడీపీ నాయకుడు అంబవరం శ్రీనివాసరెడ్డి అన్నారు. అనుములవీడు జడ్పీ హెచ్ పాఠశాలలో జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. గత ఏడాది 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరచిన ముగ్గురు పేద విద్యార్థులకు బీసీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ ఎస్ మురళి సహకారంతో నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పల్నాటి లతీఫ్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పలువురు అధికారులకు ఉత్తమ అవార్డులు

మార్కాపురం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): డివిజన్ కేంద్రంలో పనిచేస్తున్న పలు ప్రభుత్వ అధికారులకు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ సేవలకు గుర్తింపుగా అవార్డులను ఉన్నతాధికారులు శుక్రవారం అందజేశారు. సీఐ పి.సుబ్బారావు ఎస్పీ దామోధర్ ద్వారా సీల్దార్ కె.చిరంజీవి మంత్రి స్వామి ద్వారా, ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి ఎక్సైజ్ కమిషనర్ ద్వారా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఆయా శాఖల సిబ్బంది అభినందించారు. డీఆర్‌డీఏ వెలుగు ఏపీఎం డీ పిచ్చయ్య, తర్లుపాడు ఏపీఎం పాలిశెట్టి రమేష్ ఉత్తమ ఉద్యోగులుగా అవార్డును అందుకున్నారు.

కంభం : కంభం ఉత్తమ తహసీల్దార్‌గా కిరణ్ శుక్రవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా నుంచి అవార్డును స్వీకరించారు. వివిధ సమస్యలను పరిష్కరించినందుకు తహసీల్దార్‌కు ఈ అవార్డు లభించింది. ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన అవార్డును స్వీకరించారు.

ఎస్ఐ నరసింహారావు ఉత్తమ ఉత్తమ అధికారిగా అవార్డును ఎస్పీ దామోదర్ నుంచి అందుకున్నారు. పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకలో ఎస్పీ పురస్కారాన్ని అందచేశారు. ఎస్సైకి పలువురు అభినందనలు తెలిపారు.

రాచర్ల : ఎంపీడీవో సూరే వెంకటరామిరెడ్డి ఉత్తమ అధికారిగా కలెక్టర్ అన్సారియా, మంత్రి స్వామి నుంచి అవార్డును అందుకున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయన్ని అభినందించారు.

మసీద్ మరమ్మతులకు రూ.2లక్షల సాయం

త్రిపురాంతకం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తుల దుశ్చర్యతో కాలిపోయిన మసీద్ మరమ్మతుల కోసం టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు రూ.2లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. మండలంలోని దూపాడు గ్రామంలో గురువారం జరిగిన ఘటనను తెలుసుకొని ఎరిక్షన్‌బాబు మత పెద్దలతో కలిసి మసీద్‌ను పరిశీలించారు. తక్షణ మరమ్మతుల కోసం తన సొంత నిధులు రూ.2లక్షలను అందజేశారు. ప్రభుత్వ సలహాదారు షరీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడి మైనారిటీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వపరంగా నిధులు మంజూరు చేయాలని కోరారు. టీడీపీ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్‌రసూల్, జిల్లా ఉపాధ్యక్షులు మాబు సాహెబ్ ఉన్నారు.

క్రమబద్ధీకరించుకోవాలి

గిద్దలూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : లే-అవుట్ క్రమబద్ధీకరణ పథకంపై అవగాహన సమావేశం జరిగింది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బిల్డర్లతో మున్సిపల్ కమిషనర్ రమణబాబు సమావేశమయ్యారు. 2025 జూన్ 30వ తేదీకి ముందు పట్టణ పరిధిలో అనధికార లేఅవుట్లలో ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవచ్చని తెలిపారు. అలా చేయని ప్లాట్లలో మౌలిక సదుపాయాలు చేయమని, బ్యాంక్ రుణాలు రావని పేర్కొన్నారు. ఎల్‌ఆర్‌ఎస్‌కు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

గ్రామసభల్లో అభివృద్ధి పనులు గుర్తించాలి

రాచర్ల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : ప్రత్యేక గ్రామ సభల ద్వారా అభివృద్ధి పనులను గుర్తించాలని ఈవోఆర్డీ ఐ వెంకటేష్ అన్నారు. సచివాలయంలో శుక్రవారం ఆయన సచివాలయ, ఉపాధి సిబ్బందితో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. విద్యుత్ పొదుపు, సోలార్ ప్రయోజనాలు, భూగర్భ జలాల పెంపు తదితర అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేసి వారి సహకారంతో చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఖాశింబి, కార్యదర్శి వెంకటేశ్వర నాయక్, వీఆర్వో శివయ్య, సచివాలయ, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించండి

రాచర్ల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : వైద్య సిబ్బంది ఎక్కడ పనిచేసినా ప్రజలకు మెరుగైన సేవలందించాలని అనుములవీడు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎస్ భానుకుమార్ రెడ్డి అన్నారు. పీహెచ్‌సీలో పనిచేస్తున్న హెచ్‌ఈవో జి వెంకటేశ్వర్లు, ఆప్తాలజిస్ట్ సుదర్శన్‌రెడ్డి, పీహెచ్‌ఎస్ ఏ.రామలక్ష్మమ్మ, స్టాఫ్ నర్స్ బి పద్మలత, ఆరుగురు సచివాలయ ఏఎన్‌ఎంలు బదిలీ కాగా శుక్రవారం వీడ్కోలు సభ నిర్వహించారు. అనంతరం బదిలీపై వెళ్లిన వారు, బదిలీ అయి వచ్చిన వారు డ్రాయింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ భాను కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రావణ శుక్రవారం



సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు

మార్కాపురం వన్‌టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : శ్రావణ మూడో శుక్రవారం పట్టణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో రాజ్యలక్ష్మి అమ్మవారి మూలవిరాట్, ఉత్సవ మూర్తికి ప్రత్యేక అలంకరణ, పూజలు చేశారు. అనంతరం సామూహిక వరలక్ష్మి వ్రతం ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళలు పెద్దఎత్తున హాజరై రతంలో పాల్గొన్నారు. ఈవో చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు పర్యవేక్షించారు. జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అర్చకులు ఆంజనేయశర్మ, వరుణ్‌తేజ శర్మల ఆధ్వర్యంలో అలంకరణ, అభిషేకాలు నిర్వహించారు. ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు పర్యవేక్షించారు.

వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

గిద్దలూరు టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రాచర్ల గేటు సెంటర్ వద్ద వేణుగోపాలస్వామి దేవస్థానంలో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గోపూజ, రక్షాబంధన్, అంకురార్పణ, ధ్వజారోహణ కార్యక్రమాలు జరిగాయని, శని, ఆదివారాలలో కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ చైర్మన్ చల్లా బాలనరసింహులు యాదవ్ తెలిపారు.

ప్రారంభమైన రంగనాయక స్వామి ప్రతిష్ఠోత్సవాలు

మార్కాపురం రూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : బోడపాడులో శ్రీదేవి భూదేవి సమేత రంగనాయక స్వామి విగ్రహాల ప్రతిష్ఠోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు గోపూజ, దేవాలయశుద్ధి, రక్షాబంధ ధారణ, గ్రామోత్సవం, అంకురార్పణ నిర్వహించారు. విగ్రహాల గ్రామోత్సవంలో మహిళల కోలాటం ఆకట్టుకుంది.

ఉచిత బస్సు ప్రయాణంతో మహిళల్లో ఆనందం



పొదిలి డిపోలో ఉచిత బస్సు ప్రయాణ సేవలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందుల



మహిళలతో కలిసి బస్సులో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

ఎమ్మెల్యే నారాయణరెడ్డి

మార్కాపురం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు ఆనందంగా ఉన్నారని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో శుక్రవారం సాయంత్రం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో స్త్రీ శక్తి పథకాన్ని (ఉచిత బస్సు ప్రయాణం) ఎమ్మెల్యే కందుల ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్సును ప్రారంభించి మహిళా ప్రయాణికులకు టిమ్స్ ద్వారా టికెట్లు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా మహిళల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్ సారథ్యంలో అన్ని పథకాలు అమలవుతున్నాయన్నారు. అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలు అలమలు చేస్తుంటే చూసి ఓర్వలేక జగన్‌రెడ్డి టీం అవాస్తవ ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. వైసీపీ నేతల తీరును ప్రజలు అసహ్యించుకుంటున్నారని కందుల పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం నరసింహులు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ ఇబ్రహీంఖాన్, బీసీ నాయకులు డి.మస్తానయ్య, గులాబ్ పాల్గొన్నారు.

పొదిలి : మహిళల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని పనిచేస్తుందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పొదిలి డిపోలో స్త్రీశక్తి పథకాన్ని ఆయన ప్రారంభించారు. మహిళలు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డ్‌తో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. తొలుత తల్లికివందనం, ఇప్పుడు ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు ఆనందంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శంకరరావు, సీఐ ధనలక్ష్మి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిద్దలూరులో ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

సీఎం చంద్రబాబు చిత్రపటానికి మహిళల పాలాభిషేకం

గిద్దలూరు టౌన్ : మేలు చేసిన ప్రభుత్వాన్ని మరచిపోరాదని, మీరంతా దీవించాలి అని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహిళలకు అమలు చేసిన స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణాన్ని గిద్దలూరులో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన ఈకార్యక్రమానికి మహిళలు భారీగా తరలివచ్చారు. వారంతా ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళలందరికీ ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారని అన్నారు. సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా ఇప్పటికే మహిళలకు తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే చెప్పారు. అనంతరం మహిళలతో కలిసి ఎమ్మె ల్యే బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు మహిళలు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి బెల్లంకొండ సాయిబాబా, మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ బైలడుగు బాలయ్య, ఆర్టీసీ ఇన్‌చార్జి డీఎం షేక్ మౌనిక, మున్సిపల్ కమిషనర్ ఇ.వి.రమణ, తహసీల్దార్ ఆంజనేయరెడ్డి పాల్గొన్నారు.

రాహుల్‌ను విమర్శించే స్థాయి లేదు

మార్కాపురం వన్‌టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి జగన్‌కు లేదని ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యుడు సయ్యద్ జావీద్ అన్వర్ శుక్రవారం ప్రకటనలో విమర్శించారు. బీజేపీ దుర్మార్గాలను విమర్శించలేని జగన్‌రెడ్డి రాహుల్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు.

వృద్ధులకు చీరల పంపిణీ

బేస్తవారపేట, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జగ్గంబొట్ల కృష్ణాపురం గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వృద్ధులకు చీరలు, దివ్యాంగులకు వస్త్రాలను మాజీ సైనికులు పంపిణీ చేశారు. మాజీ సైనికుల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో మాజీ సైనికులు పల్లెబోయిన గోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు బీ బాలిరెడ్డి,సెక్రటరీ పి.వెంకటరాజు, ఉపాధ్యక్షుడు పూనూరు గురువారెడ్డి, రంగయ్య, ఎస్.వెంకటేశ్వర్లు, నర్రా రమణారెడ్డి, దాత శెట్టిం శ్రీనివాసులు పాల్గొన్నారు.

వ్యక్తికి తీవ్రగాయాలు

పెద్ద దోర్నాల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : ఎదురెదురుగా ప్రయాణిస్తున్న కారు, మోటారు సైకిల్‌ను ఢీకొని వ్యక్తికి గాయాలైన ఘటన కర్నూలు-గుంటూరు జాతీయ రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని తెనాలి హోటల్ సమీపంలో జరిగింది. ఈ ప్రమాదంలో రామచంద్రకోట గ్రామానికి చెందిన అల్లూరిరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. అల్లూరిరెడ్డి తన మోటార్ సైకిల్‌పై స్వగ్రామం వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కారు మూలమలుపు వద్ద వేగం అదుపు తప్పి ఢీ కొట్టింది. దీంతో అల్లూరిరెడ్డి క్రింద పడడంతో తలకు గాయాలయ్యాయి. 108లో క్షతగాత్రున్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్సలు నిర్వహించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం మార్కాపురం ఏరియా వైద్యశాలకు తరలించారు.

చట్టాలపై అవగాహన ఎంతో అవసరం

చట్టం - కిరణం పుస్తకాన్ని ఆవిష్కరించిన న్యాయాధికారి శుభవాణి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న న్యాయాధికారి శుభవాణి

మార్కాపురం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని మార్కాపురం 6వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.శుభవాణి అన్నారు. స్థానిక కోర్టులో శుక్రవారం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, న్యాయవాది షేక్ మీరావలి రచించిన చట్టం- కిరణం అనే పుస్కకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పుస్తకాన్ని ఆవిష్కరించిన న్యాయమూర్తి శుభవాణి మాట్లాడుతూ ప్రజలకు చట్టాలపై ప్రాథమికస్థాయిలో కూడా అవగాహన ఉండటంలేదన్నారు. దీంతో కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకుంటున్నారని అన్నారు. ఇలాంటి పుస్తకాలు చట్టాలపై అవగాహన కలిగించేందుకు ఉపయోగపడతాయన్నారు. అందరికీ అర్థమయ్యే విధంగా పుస్తకాన్ని రచించిన న్యాయవాది మీరావలిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి దేవేందర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ అలీజహీర్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

పండ్లు, బ్రెడ్ల అందజేత

గిద్దలూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): అమ్మ భగవాన్ సేవాసమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని 100 మంది రోగులకు పండ్లు, బ్రెడ్లు అందచేశారు. అమ్మవారి జన్మదినాన్ని నిర్వహించినట్లు అమ్మ భగవాన్ సేవాసమితి ప్రతినిధులు తెలిపారు.

మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి

» ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

» ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ



సర్కిల్ కార్యాలయంలో జాతీయజెండాను ఎగురవేసి వందనం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ప్రతి పౌరుడు జాతీయ స్ఫూర్తితో ముందుకు సాగాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుద్దేశించి ఆయన మాట్లాడారు. నేటితరం భావితరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రతిఒక్కరిలో నిత్యం దేశభక్తి రగులుతూ ఉండాలని సూచించారు. ఎంతోమంది మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందన్న విషయాన్ని ప్రతిక్షణం గుర్తుంచుకోవాలన్నారు. మహనీయుల త్యాగాలకు గుర్తుగా ఆధునిక సమాజం కోసం ప్రతిఒక్కరూ పాడుపడాలని పిలుపునిచ్చారు. దేశం గర్వించే విధంగా విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. భారతదేశం ఆదర్శవంతమైన దేశంగా నిలవటానికి యువతీ యువకుల పాత్ర ఎంతో కీలకమనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ శ్రీరాం పాల్గొన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం, తహసీల్దార్, ప్రభుత్వాసుపత్రి, ఏఎంసీ మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి జాతీయజెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ శ్రీనివాసరెడ్డి, హెచ్‌ఎంపాడు ఎస్‌ఐ మాదవరావు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌కు ఎమ్మెల్యే అభినందనలు

కనిగిరి వ్యవసాయమార్కెట్ యార్డు చైర్మన్‌గా నియమితులైన యారవ రమాదేవిని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర అభినందించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే ఏఎంసీ మార్కెట్ యార్డులో జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా నూతనంగా ఏర్పడిన వ్యవసాయమార్కెట్ కమిటీని అభినందించారు. రైతులకు, ప్రజలకు ఉత్తమ సేవలు అందించి పదవులకు వన్నె తీసుకురావాలని సూచించారు. అనంతరం చైర్మన్ రమాదేవి కమిటీ సభ్యులతో కలసి ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్‌చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, షేక్ వాజిదాబేగం, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా ముువ్వన్నెల జెండా రెపరెపలు

దర్శి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. దర్శి కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి శివశంకర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయం, మున్సిపాలిటీ కార్యాలయాల్లో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ఎంతోమంది మహనీయుల ప్రాణత్యాగంతో స్వాతంత్ర్యం లభించిందన్నారు. దేశ సమగ్రత, రక్షణ బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, తహసీల్దార్ ఎం.శ్రావణ్ కుమార్, కమిషనర్ వై.మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. ఎంపీపీ సుధారాణి, ఎస్‌ఐ ఎం.మురళీ ఆయా కార్యాలయాల్లో త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్, వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ప్రధానాధికారి డాక్టర్ సంధ్యారాణి జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. కొత్తపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ దర్శి స్నేహ ఆధ్వర్యంలో పదో తరగతిలో 500పైగా మార్కులు సాధించిన ఏడుగురు విద్యార్థులకు రూ.21వేలు నగదు బహుమతులు అందజేశారు.

దొనకొండలో.. దొనకొండ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ రమాదేవి, ఎంపీపీ ఉషామురళీ, ఎస్‌ఐ త్యాగరాజు, సర్పంచ్ గ్రేస్‌రత్నకుమారీ ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే, పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. దొనకొండలో విశ్వభారతి పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ జెండాతో పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు.

పామూరులో.. పామూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పామూరు మండలంలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీపీ గంగసాని లక్ష్మి, తహసీల్దార్ వాసుదేవరావు, డీఎస్పీ యశ్వంత్‌సాయి ఈశ్వర్, సర్పంచ్ అల్లూరి రాగమ్మ ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. టీడీపీ కార్యాలయంలో ఆపార్టీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీఎస్‌పురం మండల కేంద్రంలో సర్పంచ్ పద్మావతి జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే, పామూరు, సీఎస్‌పురం మండలాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల వద్ద త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు.


పామూరు పోలీస్‌స్టేషన్‌లో జెండావందనం చేస్తున్న డీఎస్పీ యశ్వంత్‌సాయి ఈశ్వర్

పీసీపల్లిలో.. పీసీపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి):79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం మండలంలో ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ సచివాలయాల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఎంపీపీ జఘన్య, తహసీల్దార్ ఉష ఆయా కార్యాలయాల వద్ద జాతీయజెండాను ఎగరవేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలు పాఠశాలల్లో నిర్వహించిన క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

కురిచేడులో.. కురిచేడు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో మువ్వన్నెల జండా రెపరెలాడింది. తహసీల్దార్ రజనీకుమారి, ఎస్‌ఐ శివలు జాతీయ జండాను ఎగురవేశారు. పొట్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈవో సుబ్బారావు తన తల్లిదండ్రుల పేరిట స్థాపించిన ట్రస్టు ద్వారా పదో తరగతిలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు.


దర్శి తహసీల్దార్ కార్యాలయంలో జాతీయజెండాకు వందనం చేస్తున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య తదితరులు

తాళ్లూరులో.. తాళ్లూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): పంద్రాగస్టు వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, ఎస్‌ఐ ఎస్.మల్లికార్జునరావు, డాక్టర్ ప్రవీణ్, సంక్షేమాధికారి తెరేజమ్మ, కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ వేణుగోపాల్ ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, తదితరచోట్ల త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఏబీసీస్కూల్ చిన్నారులు దేశభక్తిని చాటుతూ ర్యాలీ నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, కరస్పాండెంట్ టీ.శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముండ్లమూరులో.. ముండ్లమూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీపీ సుంకర సునీత, తహసీల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ, ఏఎస్‌ఐ పీవీ హనుమంతరావు, విద్యుత్ ఏఈ చినఅంకబాబు, ఎన్ఎస్పీ డీఈ పూర్ణచంద్రరావు ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. కస్తూర్బా బాలికల విద్యాలయం వద్ద ప్రత్యేక అధికారి ఆవుల సునీత, మోడల్ స్కూల్ వద్ద ఎస్ఎంసీ చైర్మన్ వీరవనేని రాంబాబు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు తదితర చోట్ల జాతీయ జెండాను ఎగురవేశారు.

వైభవంగా శ్రావణ శుక్రవారం పూజలు


ప్రత్యేక అలంకరణలో కనకదుర్గాదేవి

దర్శి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండలంలో శ్రావణ శుక్రవారం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మహిళలు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక కనకదుర్గమ్మదేవి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో లక్ష్మీదేవికి ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో సారె సమర్పించి పూజలు చేశారు. పొంగళ్లు పొంగించి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

గంగమ్మ తల్లి సన్నిధిలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు


సామూహిక వరలక్ష్మీ వ్రతాలు చేస్తున్న మహిళలు

తాళ్లూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): పవిత్ర పుణ్యక్షేత్రమైన గుంటిగంగ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గంగమ్మతల్లి దేవస్థాన సన్నిధిలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. మండలంలోని పలుగ్రామాలకు చెందిన ముత్తైదువులు సామూహిక వరలక్ష్మీ పూజలు నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ కొసనా గురుబ్రహ్మం, ఈవో జి.వాసుబాబు, తదితరులు పాల్గొన్నారు.

భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య

ముండ్లమూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సింగనపాలెం గ్రామానికి చెందిన గోనుగుంట్ల శివ కోటేశ్వరరావు(37) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య హేమారాణి పుట్టింటికి వెళ్ళి తిరిగి రాకపోవటంతో మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడు. శివకోటేశ్వరరావు కు గుంటూరుకు చెందిన హేమవాణితో గత ఏడాది వివాహమైంది. రెండు నెలల క్రితం పుట్టింటికి వెళ్ళిన ఆమె తిరిగిరాలేదు. శివ కోటేశ్వరరావు అనేకసార్లు ఫోన్ చేయగా, గుంటూరుకు వస్తే కలిసిఉందామని స్పష్టం చేసింది. దీంతో గత నెల 31వ తేదీ ఉదయం హేమవాణికి ఫోన్‌చేసి తాను ఉరి వేసుకొని చని పోతున్నట్టు తెలిపాడు. దీంతో ఆమె వెంటనే తన మరిదికి ఫోన్ చేయగా వారు వెళ్ళిచూడగా పాత ఇంటిలో ఉరి వేసుకొని ఉన్నాడు. వెంటనే బంధువులు ఒంగోలులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం గుంటూరు జీజీహెచ్‌కి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించటంతో వైద్యుల సలహా మేరకు శుక్రవారం ఇంటికి తీసుకొచ్చారు. ఇంటికి వచ్చిన కొద్ది సేపటికే మృతి చెందాడు. మృతుడు తండ్రి సుబ్బారావు ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేశారు. దర్శి ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

రైల్వే అండర్‌గ్రౌండ్ బ్రిడ్జిలో మొరాయించిన లారీ

దొనకొండ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): దొనకొండలోని ప్రభుత్వ కార్యాలయాల సమీపంలోని రైల్వే అండర్‌గ్రౌండ్ బ్రిడ్జిలో గురువారం రాత్రి బొప్పాయి లోడ్‌తో వెళుతున్న లారీ మొరాయించింది. దర్శి సమీపంలోని చలివేంద్రం నుంచి బొప్పాయి కాయల లోడ్, కూలీలతో మార్కాపురం వైపు వెళ్తున్న లారీ అండర్‌గ్రౌండ్ బ్రిడ్జిలోకి రాగానే ఇంజన్ మొరాయించి ఆగిపోయింది. డ్రైవర్ ఎంత ప్రయత్నించినా ప్రయోజనం లేకపోవటంతో రాత్రంతా కూలీలు అక్కడే జాగారం చేశారు. మార్కాపురం, దోర్నాల, త్రిపురాంతకం, ఎర్రగొండపాలెం, శ్రీశైలం తదితర ప్రాంతాలకు రాకపోకలకు వీలులేక చుట్టూ తిరిగి మరో అండర్‌గౌండ్ బ్రిడ్జి నుండి రాకపోకలు జరుపుకున్నారు. శుక్రవారం లారీకి మరమ్మతుచేయడంతో యథావిధిగా రాకపోకలు సాగాయి.

ప్రతిభ చాటిన విద్యార్థులకు చేయూత

తాళ్లూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): బొద్దికూరపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బూచేపల్లి వెంకాయమ్మ, సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా శుక్రవారం ప్రోత్సాహక నగదు అందజేశారు. పులి మహేష్‌కుమార్‌రెడ్డికి రూ.5116, అడకా కోటేశ్వరరావు రూ.3116, బూచిరాజు కిషోర్‌బాబు రూ.2116 అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ మందా శ్యామ్‌సన్, హెచ్‌ఎం సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలించాలి

కనిగిరి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో శుక్రవారం మున్సిపల్ అధికారులు, పట్టణంలోని పలు వ్యాపారస్థులు, దుకాణదారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్లాస్టిక్ వినియోగించటం వల్ల పర్యావరణంతో పాటు ప్రజలకు అనారోగ్యం వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. దుకాణదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూపించాలని కోరటంతో ప్లాస్టిక్ కవర్ల స్థానంలో గుడ్డ సంచులు అమ్మకాలు, కొనుగోలు చేపట్టాలన్నారు. స్వచ్ఛ కనిగిరిగా మార్చేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్‌రసూల్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా చెత్తసేకరణ వాహనాలు


మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిరుపయోగంగా చెత్తసేకరణ వాహనం

తాళ్లూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వంలో చెత్తను సేకరించేందుకు వాహనాలు ఏర్పాటుచేశారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా గ్రామాల్లో చెత్తను సేకరించి చెత్త సంపద తయారీ కేంద్రాలకు తరలించేందుకు లక్షలాది రూపాయలు వెచ్చించి వీటిని కొనుగోలు చేశారు. తాళ్లూరు మండలంలో ఇవి నిరుపయోగంగా ఉన్నాయి. నాలుగేళ్ల క్రితం మల్కాపురం, బొద్దికూరపాడు గ్రామ సచివాలయాలకు ఒక్కో వాహనానికి రూ.5 లక్షల మేర నిధులు వెచ్చించి చెత్తసేకరణ వాహనాలను కొనుగోలు చేశారు. వాహనాలను సమకూర్చిన ప్రభుత్వం పంచాయతీ నిధులతో వాటిని నిర్వహించాలని ఉత్తర్వులు జారీచేసినా నిధులు విడుదల చేయలేదు. ఏడాది పాటు గ్రామాల్లో చెత్తను సేకరించిన ఆ వాహనాలు మరమ్మతులకు గురయ్యాయి. పంచాయతీల్లో నిధుల కొరతతో వాటిని వినియోగించకపోవడంతో తుప్పపడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెత్త సేకరణ వాహనాలకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యతోనే సమాజంలో గౌరవం

పామూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల కరస్పాండెంట్ పార్థసారథి అన్నారు. స్థానిక పువ్వాడి రాధాకృష్ణ ఫంక్షన్‌హాల్‌లో అక్షర కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్‌డే, స్వాతంత్ర్య దినోత్స వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. గత విద్యా సంవత్సరంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అక్షర కళాశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ కదిరి బాబురంగారావు, కరస్పాండెంట్ కదిరి సత్యప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చిన ఘనత చంద్రబాబుదే!

ముండ్లమూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు సోమేపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం స్త్రీశక్తి పథకం ప్రారంభమైన సందర్భంగా స్థానిక ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి మహిళలు పాలభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మేదరమెట్ల వెంకటరావు, మేదరమెట్ల వీరనారాయణ, బేతపూడి ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ కార్యవర్గం

కురిచేడు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఏపీటీఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశమైన సంఘనేతలు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆసుల వెంకటస్వామి, ప్రధానకార్యదర్శిగా ఖాజా రహంతుల్లాను ఎన్నుకున్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, లెవి ప్రసాద్, సీహెచ్ శివరామకృష్ణ పాల్గొన్నారు.

హామీలను అమలుచేస్తున్నాం

» ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

» స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండటం సీఎం చంద్రబాబుకే సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపోలో శుక్రవారం స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీల్లోని ఒక్కొక్కటిగా నెరవేర్చి ప్రజలకు మేలు చేకూరుస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేయాలంటే ఎంతో ఖర్చుతో కూడుకుందన్నారు. మహిళలకు ఉచితంగా ప్రయాణ వసతి కల్పించేందుకు అయ్యే భారాన్ని కూటమి ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. స్థానిక ఆర్టీసీ డిపో నుంచి విజయవాడ వెళ్ళే బస్సులో మహిళలతో కలసి కొంతదూరం ప్రయాణించిన ఎమ్మెల్యే స్వయంగా తొలి టిక్కెట్‌ను టిమ్ మిషన్ ద్వారా మహిళలకు అందించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహించే ఉచిత బస్సు ప్రయాణం విజయవంతం కావాలంటే మహిళల సహకారం ఎంతో ముఖ్యమన్నారు. జనసేన నాయకుడు వరికూటి నాగరాజు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఈ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం షయానబేగం, తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు, విత్తనాల కొరత లేకుండాచూడాలి

» టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి


అధికారులతో మాట్లాడుతున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): రైతులకు ఎరువులు, విత్తనాల కొరత లేకుండా అందించాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సూచించారు. శుక్రవారం దర్శిలో వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు అవసరమైన పైర్లు సాగు చేసుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్నిరకాల సహకారం అందించాలన్నారు. గ్రామాల్లో పర్యటించి సాంకేతికపరమైన సూచనలు అందించాలన్నారు. తక్కువ పెట్టుబడులతో నాణ్యమైన దిగుబడులు సాధించే విధంగా చైతన్యవంతులను చేయాలని కోరారు. బ్లాక్ మార్కెట్‌లో నకిలీ విత్తనాలు విక్రయించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కొన్నిరకాల ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు చూడాలని స్పష్టం చేశారు. చివరి భూములకు కూడా నీరందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎన్ఎస్పీ డీఈ పూర్ణచంద్రరావు, ఏడీఏ బాలాజీనాయక్, తదితరులు పాల్గొన్నారు.

నేడు దర్శిలో ట్రాక్టర్ల ర్యాలీ

అన్నదాత సుఖీభవ పథకం అమలుతో రైతులు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతగా శనివారం ఉదయం రైతు రథం ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహిస్తున్నట్లు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. ముండ్లమూరు మండలం పులిపాడు నుంచి ఉదయం 9 గంటలకు ర్యాలీ ఆరంభమై దర్శి మార్కెట్ యార్డుకు చేరుతుందన్నారు. యార్డులో రైతు సంబర సభ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రైతులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

పంటల బీమా నమోదుకు గడువు పెంచిన ప్రభుత్వం

పీసీపల్లి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి):ఖరీఫ్‌లో పంటలను సాగుచేసిన రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా నమోదు చేసుకునేందుకు ఈనెల 31వ తేదీవరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని మండల వ్యవసాయ అధికారి ఎన్.రంగాక్రిష్ణ తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం రెండుదఫాలు గడువు పెంచిందన్నారు. ఇప్పటివరకు బీమా చేయించని రైతులు త్వరితగతిన నమోదు చేయించుకోవాలన్నారు.



ఉత్తమ అధికారులకు ప్రశంసాపత్రాలు

ఒంగోలులో శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి స్వామి చేతులమీదుగా పలువురు అధికారులు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈసందర్భంగా పలువురు వారిని అభినందించారు.

ప్రశంసాపత్రాలు అందుకుంటున్న ఉష(తహసీల్దార్, పీసీపల్లి), నరసింహబాబు(ఈవో, సీఎస్‌పురం), పి.శ్రీనివాసులు(విద్యుత్ ఈఈ, దర్శి), ఎల్.లక్ష్మీనారాయణ(తహసీల్దార్, ముండ్లమూరు), పరిటాల శ్రీనివాసరావు(ఆర్ఐ, దర్శి), చలంచర్ల కావేరి(సర్పంచ్, ఆవులమంద, కురిచేడు మండలం), ఎం.దేవరాజ్(ఏపీఎం, తాళ్లూరు), సుధాకర్(ఆర్ఐ, కనిగిరి). ఎస్పీ దామోదర్ చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందుకుంటున్న ఖాజావలి(సీఐ, కనిగిరి), జి.కోటయ్య(ఎస్ఐ, పీసీపల్లి), కె.కమలాకర్(ఎస్ఐ, ముండ్లమూరు)



ప్రసంగిస్తున్న మంత్రి రవికుమార్



జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న మంత్రి రవికుమార్



జెండా ప్రదర్శన



మొదటి బహుమతి పొందిన విద్యుత్‌శాఖ శకటం



పంచాయతీ రాజ్ శాఖ శకటం



హాజరైన అధికారులు, ప్రజలు

అగ్రస్థానం దిశగా.. అభివృద్ధి

- పర్యాటక రంగంపై ప్రత్యేకంగా దృష్టి
- రూ.490 కోట్లతో నిజాంపట్నం హార్బర్ విస్తరణ
- 79వ స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి గొట్టిపాటి సందేశం

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

అందరి సహకారంతో జిల్లా అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉంచే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. బాపట్లలోని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ జిల్లా స్థాయి వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు, ఎన్‌సీసీ, స్కౌట్స్ క్యాడెట్ల నుంచి మంత్రి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని ఇచ్చారు. జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేసే దిశగా ఇప్పటికే కొన్ని నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. దాదాపు రూ.92 కోట్లతో సూర్యలంక బీచ్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయన్నారు. భవిష్యత్తులో పర్యాటకానికి గమ్యస్థానంగా జిల్లాలోని తీర ప్రాంతం నిలవనున్నదన్నారు. రూ.490 కోట్లతో నిజాంపట్నం హార్బర్ విస్తరణ పనులను చేపడుతున్నామన్నారు. బర్లీ పొగాకు రైతులను ఆదుకోవడానికి 34 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా బర్లీ పొగాకును మార్క్‌ఫెడ్ సేకరిస్తుందన్నారు. ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే గుండ్లకమ్మ ప్రాజెక్టుపై దృష్టి పెట్టామన్నారు. గేట్లు బిగించడంతో పాటు రైతులకు సాగునీరు అందిస్తున్నామని గుర్తు చేశారు. మొట్టమొదటిసారిగా ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీని విడుదల చేసి రెన్యూబల్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.



విద్యార్థుల నృత్యాలు

రూ.182 కోట్లతో సమీకృత ఆక్వా పార్కు

వ్యవసాయం తర్వాత జిల్లాలో అత్యధికంగా సాగవుతున్న ఆక్వాపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిపెట్టిందన్నారు. ఆక్వా రైతులకు సబ్సిడీ కింద యూనిట్ విద్యుత్ రూ.1.50లకే ఇస్తున్నామన్నారు. రూ.182 కోట్లతో (మిగతా 6వ పేజీలో)





వెద సాగు ప్రచారం

జిల్లా చరిత్రను తెలిపేలా గీతం

బాపట్ల జిల్లా చరిత్ర, వైభవాన్ని తెలియజేసేలా రూపకల్పన చేసిన బాపట్ల జిల్లా గీతం సీడీని మంత్రి గొట్టిపాటి ఆవిష్కరించారు. ఫోరం ఫర్ బెటర్ బాపట్ల, వీఆర్ క్రియేషన్స్ ఈ పాటను రూపొందించినట్లు కలెక్టర్ వెంకటమురళి మంత్రికి తెలిపారు. జిల్లా ప్రగతిని చాటేలా వివిధ విభాగాల శకటాల ప్రదర్శన సాగింది. రకరకాల ఆకృతులతో ప్రదర్శించిన శకటాలు ఆహూతు లను విశేషంగా ఆకట్టుకున్నాయి. 13 విభాగాలు శకటాల ప్రదర్శన చేపట్టగా మొదటి బహుమతి విద్యుత్‌శాఖ శకటం దక్కించుకుంది. రెండో బహుమతిని వ్యవసాయ, ఉద్యాన శాఖలు సంయుక్తంగా, మూడో బహుమతి మత్స్య శాఖ, పశుసంవర్ధకశాఖ విభాగాలు సంయుక్తంగా దక్కించుకున్నాయి. పది విభాగాలు తమ ఉత్పత్తులతో స్టాళ్లను ఏర్పాటు చేయగా వ్యవసాయశాఖ, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖలు మొదటి మూడు స్థానాల్లో నిలిచి బహుమతులు దక్కించుకున్నాయి. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను సన్మానించిన మంత్రి వారి త్యాగాలను గుర్తు చేశారు. దేశభక్తి గీతాలకు విద్యార్థులు చేసిన నృత్యాలు విశేషంగా అలరించాయి. బాపట్ల మహిళా కళాశాల ప్రాంగణమంతా త్రివర్ణ పతాకాలు, ప్రేక్షకులతో నిండిపోయింది. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందితో పాటు వివిధ కేటగిరీల కింద ప్రశంసా పత్రాలను మంత్రి అందించారు.



బాపట్ల జిల్లా గీతం సీడీ ఆవిష్కరిస్తున్న మంత్రి రవికుమార్, ఎస్పీ, కలెక్టర్, ఎమ్మెల్యే వేగేశన

వరద.. తగ్గుముఖం

- ఊపిరి పీల్చుకున్న లంక గ్రామాల ప్రజలు
- ముంపు నుంచి బయటపడుతున్న పంటలు

కొల్లూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మూడు రోజులు వణికించిన వరుణుడు శాంతించాడు. పైగా ప్రకాశం బ్యారేజీ నుంచి నీటి విడుదల తగ్గింది. దీంతో కృష్ణమ్మలో వరద ప్రవాహ ఉధృతి క్రమేణా తగ్గుతోంది. దీంతో కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లోని లంక గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. మూడు రోజులుగా ప్రకాశం బ్యారేజీ నుంచి భారీ స్థాయిలో నీటి విడుదలతో లంక గ్రామాలకు వరద నీరు పోటెత్తింది. వరద ముంచేస్తుందని లంక గ్రామాల ప్రజలు కంటి మీద కునుకు లేకుండా భయాందోళనలకు గురయ్యారు. శుక్రవారం వరద ఉధృతి తగ్గుముఖం పట్టడంతో పాటు ముంపునకు గురైన వాణిజ్య పంటలు కూడా బయటపడటంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రకాశం బ్యారేజి నుంచి నీటి విడుదలను తగ్గించడంతో నదిలో శుక్రవారం నాలుగు అడుగులు మేర మట్టం తగ్గింది. లోతట్టు ప్రాంతాల్లో పంటలు మాత్రం ఇప్పుడిప్పుడే వరద నీటి నుంచి బయట పడుతున్నాయి. వరద ముప్పు తొలగడంతో అధికారులు కూడా ఊపిరి పీల్చుకున్నారు.



అరవింద వారధి వద్ద తగ్గిన వరద ఉధృతి



వరద ముంపు నుంచి బయట పడుతున్న కంద పంట



పోతార్లంక వద్ద వరద నీటి నుంచి బయట పడిన అరటి తోట

క్వారీల్లో భద్రత గాలికి

- నిబంధనలు పాటించని నిర్వాహకులు
- అనుమతులు గోరంత, తవ్వేది కొండంతా

బల్లికురవ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): అనుమతులు ఉండవు.. ఇష్టం వచ్చినట్లు తవ్వకాలు.. కూలీలకు కనీస భద్రతా చర్యలు లేవు.. తరచూ ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరు.. ఇదీ బల్లికురవ మండల పరిధిలోని గ్రానైట్, కంకర క్వారీల్లోని పరిస్థితి. బతుకు తెరువు కోసం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కూలీలు క్వారీ యజమానుల నిర్లక్ష్యంతో శవాలుగా మారుతున్నారు. భద్రత పరంగా ఎలాంటి చర్యలు లేకపోవటం వల్లే తరచూ ప్రమాదాలు జరుగుతున్నా అధికారులకు పట్టడంలేదన్న విమర్శలు వస్తున్నాయి. ఈ నెలలో వరుసగా రెండు ప్రమాదాలు జరిగి ఒడిస్సాకు చెందిన ఏడుగురు కూలీలు మృతి చెందడం చూస్తే నిబంధనలు ఏ విధంగా అమలు అవుతున్నాయో తెలుసుకోవచ్చు. బల్లికురవ మండలం నక్కబొక్కలపాడు, రామాంజనేయపురం, వల్లాపల్లి మార్టూరు మండలం నాగరాజుపల్లి గ్రామాలలో సుమారు 20 కంకర క్వారీలు ఉన్నాయి. వీటిలో కొన్నింటికి సరైన అనుమతులు లేవు. ఇష్టానుసారంగా కొందరు క్వారీలను నిర్వహిస్తున్నారు. అనుమతులు గోరంత, తవ్వేది కొండంతా అన్నట్లు కంకరను బ్లాస్టింగ్‌లు పెట్టి తవ్వుతున్నారు. తలకు హెల్మెట్ కూడా పెట్టుకోకుండానే తాడు సహాయంతో వంద అడుగుల ఎత్తులో కూలీలు ప్రమాదకర స్థితిలో డ్రిల్లింగ్ చేస్తుంటారు. ఇలాంటి సమయంలోనే కూలీలు జారి పడి గాయాల పాలవడంతో పాటు పలువురు మరణిస్తుంటారు. తాజాగా నక్కబొక్కలపాడు గ్రామ పరిధిలో ఉన్న ఒక కంకర క్వారీలో ఒడిస్సాకు చెందిన కూలీ డ్రిల్లింగ్ చేస్తూ కొండపై నుంచి కింద పడి మృతి చెందాడు. గ్రానైట్ క్వారీలో ఈ నెలలోనే ఆరుగురు కూలీలు మృతి చెందిన విషయం తెలిసిందే. అధికారులు నెల వారీ మామూళ్ల మత్తులో క్వారీల్లో నిబంధనల అమలు గురించి పట్టించుకోవటం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ప్రమాదాలు జరిగితే ఒకటి రెండు రోజులు హడావుడి చేసి ఆ తర్వాత పట్టించుకోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.



బల్లికురవ ప్రాంతంలో ప్రమాద భరితంగా కంకర క్వారీ

బ్లాస్టింగ్‌లతో బెంబేలు..

క్వారీల్లో పగలూ రేయి తేడా లేకుండా బ్లాసింగ్‌లు చేస్తున్నారు. ఎగిసిపడే దుమ్మూధూళితో సమీప పంట పొలాలు నిండిపోతున్నాయి. ఎగిరిపడే రాళ్లు ఆ పరిసర ప్రాంత వాసులను బెంబేలెత్తిస్తున్నాయి. పొలాల్లో పనులు చేసుకునే రైతులు రాళ్ల కారణంగా గాయపడిన ఘటనలు ఉన్నాయి. బ్లాస్టింగ్ శబ్దంతో పాటు దుమ్ముతో రైతులు, పరిసర గ్రామాల ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. స్టోన్ క్రషర్లతో చెలరేగే దుమ్ముతో తాము వ్యాధుల బారిన పడుతున్నామని రామాంజనేయపురం గ్రామ ప్రజలు వాపోతున్నారు.

స్త్రీశక్తి.. సంబరం

- ఉచిత ప్రయాణంపై అతివల ఆనందం
- అట్టహాసంగా ప్రారంభం.. మహిళల కోలాహలం
- బస్సుల్లో జీరో టిక్కెట్ జారీ చేసిన ప్రజాప్రతినిధులు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

సూపర్ సిక్స్‌లో మరో పథకం స్త్రీశక్తి పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం జిల్లా అంతటా శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఉచిత ప్రయాణం హామీ అమలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన మహిళలకు స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ప్రభుత్వం స్త్రీశక్తికి శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో స్త్రీ శక్తిని ప్రారంభించిన వెంటనే జిల్లాలోని డిపోల్లో ప్రజాప్రతినిధులు పథకాన్ని ప్రాంభించారు. ఉచిత ప్రయాణం అమల్లోకి రావడంతో అతివల మోముల్లో ఆనందం వెల్లివిరిసింది. బస్సుల్లో జీరో టిక్కెట్ జారీతో మహిళలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం శుక్రవారం సాయంత్రం నుంచి అమల్లోకి వచ్చింది. జిల్లా వ్యాప్త కార్యక్రమం చీరాలలో జరగ్గా మంత్రి గొట్టిపాటి రవికుమార్ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కలెక్టర్ వెంకటమురళి, ఎంపీ కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే కొండయ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. వేమూరులో జరిగిన స్త్రీశక్తి పథకం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆనంద్ బాబు పాల్గొన్నారు. వేమూరు నుంచి వెల్లటూరు వరకు బస్సులో మహిళలతో కలిసి ఆయన ప్రయాణించారు. రేపల్లె బస్టాండ్‌లో ఆర్డీవో రామలక్ష్మితో పాటు మంత్రి అనగాని సోదరుడు శివప్రసాద్, కూటమి నేతలు ఉచిత బస్సు పథకానికి శ్రీకారం చుట్టారు. అద్దంకి, బాపట్ల, పర్చూరు నియోజకవర్గాల్లో కూటమి పార్టీల ద్వితీయశ్రేణి నేతలతో పాటు అధికారులు పాల్గొని ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించారు.



చీరాలలో జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న మంత్రి రవికుమార్, ఎంపీ కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే కొండయ్య, కలెక్టర్ వెంకటమురళి



వేమూరు: మహిళలతో ప్రయాణం చేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు



ఉండవల్లి నుంచి బస్సులో ప్రయాణిస్తున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్



ఉండవల్లిలో శ్రీకారం

ఉచిత బస్సును ప్రారంభించిన చంద్రబాబు

పవన్, లోకేశ్, మహిళలతో కలిసి విజయవాడకు సీఎం

తాడేపల్లి, మంగళగిరి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్త్రీశక్తి పథ కాన్ని సీఎం చంద్రబాబునాయుడు ఉండవల్లి నుంచి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఉండవల్లి గుహాలయాల మినీ బస్టాప్ వద్ద నుంచి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, మహిళా ప్రయాణికులతో కలిసి మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసులో విజయవాడ బస్టాండ్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా బస్సులో ప్రయాణిస్తున్న మహిళల రోజువారీ ప్రయాణ అవసరాలు, కుటుంబ జీవనోపాధికి సంబంధించిన అంశాలను గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. పవన్‌కల్యాణ్ బస్సులో మహిళలతో సరదాగా కరచాలనం చేసి వారిని ఉత్సాహపరిచారు. ప్రయాణమార్గంలో ఉండవల్లి, భరతమాత సెంటర్, మణిపాల్ ఆస్పత్రి తదితర ప్రాంతాలలో ప్రజలు, కూటమి కార్యకర్తలు పెద్దసంఖ్యలో చేరి తమతమ పార్టీ పతాకాలతో ఉచిత బస్సులకు స్వాగతం పలికారు. మంగళహారతులతో మహిళలు స్వాగతం పలికగా పలుచోట్ల ప్రజలు బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు.కార్యక్రమంలో ఏపీ బీజేపి చీఫ్ మాధవ్, కలెక్టర్ నాగలక్ష్మి, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

అవీ..ఇవీ..

అగ్రస్థానం దిశగా.. అభివృద్ధి

(5వ పేజీ తరువాయి)

సమీకృత ఆక్వా పార్కు పనులు జరుగుతున్నాయన్నారు. పనులను సత్వరం పూర్తి చేసి త్వరలోనే రైతులకు అందుబాటులోకి తెస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మత్స్యకారులకు వేట నిషేధ భృతిని పెంచి అందించామన్నారు. శుక్రవారం నుంచి అమలు చేయబోయే స్త్రీశక్తి పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా రోజుకు దాదాపు 50,000 మంది మహిళలు ఉచిత ప్రయాణ లబ్ధి చేకూరనున్నదన్నారు. పీ4 పథకం ద్వారా ఏళ్ల తరబడి పేదరికంలో మగ్గుతున్న కుటుంబాలకు బంగారు కుటుంబాల జాబితాలో చేర్చి మార్గదర్శకుల ద్వారా ఊతమిచ్చే చర్యలకు శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకటమురళి, ఎస్పీ తుషార్‌డూడీ, ఎమ్మెల్సీ పోతుల సునీత, ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్రవర్మ, కొండయ్య, ఏపీ చేనేత కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ సజ్జా హేమలత, ఇన్‌చార్జి జేసీ, డీఆర్వో గంగాధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు

మైక్రో ఆర్ట్ ప్రత్యేక ఆకర్షణ..

చీరాలకు చెందిన మహిత మైక్రో ఆర్ట్ ప్రతిభతో 65 పెన్సిళ్లపై డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జీవిత చరిత్ర, 86 పెన్సిళ్లపై నెల్సన్ మండేలా, 73 పెన్సిళ్లపై మహాత్మగాంధీ, 25 పెన్సిళ్లపై డొక్కా సీతమ్మ జీవిత చరిత్రను లిఖించింది. వీటితో పాటు 800 పెన్సిళ్లపై భగవద్గీతలోని 700 శ్లోకాలు లిఖించడం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది.

కుమారుని చెంతకు తప్పిపోయిన తల్లి



బిహార్ నుంచి వచ్చిన కుమారుడికి తల్లిని అప్పగిస్తున్న ఎస్సై హరిబాబు

చీరాల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : ఎక్కడో బీహార్ నుంచి ఇక్కడకు వచ్చి ఎటువెళ్లాలో తెలియని ఓ వృద్ధురాలు శక్తి టీం చొరవతో చివరకు కుమారుడిని కలిసింది. బీహార్ నుంచి వచ్చిన ఆమె కుమారుడు శుక్రవారం వచ్చి ఆమెను తీసుకెళ్లారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. బీహార్‌కు చెందిన రామ్‌కుమార్‌దేవీ కుటుంబంలో చిన్నపాటి మనస్పర్థతో ఇంటి నుంచి బయటకు వచ్చింది. ఎటువెళ్లాలో, తిరిగి స్వగ్రామం బీహార్ ఎలా వెళ్లాలో తెలీయక కనిపించిన రైలు ఎక్కింది. యాచన చేస్తూ జీవనం వెళ్లదీసింది. ఇలా కొంతకాలం తిరిగి చివరకు చీరాలకు చేరింది. ఇక్కడే గత పదిహేను రోజులుగా ఉంటోంది. . ఈ నేపథ్యంలోనే చీరాల్లో సంచరిస్తున్న దేవీని శక్తి టీం ఎస్సై హరిబాబు పరామర్శించారు. ఆమెతో భాష తెలిసిన ఇక్కడి కూలీల సహాయంతో ఆమె కుమారుడి వివరాలు తీసుకొని, ఫోన్‌లో ఆమెకుమారుడు అనిల్‌సింగ్‌కు సమాచారం ఇచ్చారు. ఆయన శుక్రవారం ఇక్కడకు చేరుకొని పోలీసులు ద్వారా తల్లిని కలుసుకున్నాడు. ఒక్కసారిగా తల్లిని చూసి బోరున విలపించి హత్తుకున్నాడు. తల్లి జాడను తెలిపిన పోలీసులకు చేతులు జోడించి నమస్కరించారు. అనంతరం బీహార్‌కు తల్లిని తీసుకు వెళ్లడంతో కథ సుఖాంతమైంది. వృద్ధురాలిని ఇంటికి చేర్చేలా కృషి చేసిన శక్తి టీంను పలువురు అభినందించారు.

మువ్వన్నెల రెపరెపలు



మార్టూరులో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు





వేటపాలెం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శన, పర్చూరులో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న న్యాయాధికారులు

స్వాతంత్ర్య వేడుకలను చీరాల, పర్చూరు, అద్దంకి నియోజక వర్గాలలో ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు ప్రభుత్వ కార్యాలయాలు, వారివారి కార్యాలయాల వద్ద జెండాలు ఎగురవేశారు. ఇక విద్యాసంస్థలపై, న్యాయస్థానాలు, పోలీసుస్టేషన్లు, తహసీల్దార్ కార్యాలయాలపై మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. చీరాల, పర్చూరు, అద్దంకి



అద్దంకిలో జెండా ఆవిష్కరిస్తున్న న్యాయాధికారి నాగవెంకటలక్ష్మి



బల్లికురవలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న గ్రానైట్ క్వారీల యజమానులు



చీరాలలో కవాతు ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కొండయ్య

శాస్త్రోక్తంగా ప్రతిష్ఠ మహోత్సవాలు

పంగులూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): పంగులూరులోని చిలుకూరివారి వంశదేవర శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలు శుక్రవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ నెల 17న ప్రతిష్ఠ సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచన, దీక్షా ధారణ, పతాకావిష్కరణ చేశారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. బ్రహ్మశ్రీ వేములశ్రీహరిచౌదరి నేతృత్వంలో శాస్త్రోక్తంగా ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు చిలుకూరి వంశస్థులు సతీసమేతంగా పాల్గొని పూజలు నిర్వహించారు.

రాజ్యలక్ష్మీ అమ్మవారి వ్రతాలు

చినగంజాం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి) : స్థానిక భూసమేత భావనారాయణ స్వామి దేవస్థానంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సామూహిక రాజ్యలక్ష్మీ అమ్మవారి వ్రతాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. భావనారాయణస్వామి దేవస్థానంలోని రాజ్యలక్ష్మీ అమ్మవారికి విశేష పంచామృత స్నపన తిరువంజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ పూజారి మోహన లక్ష్మీనరసింహాచార్యులు పూజా క్రతువు నిర్వహించారు.



మంత్రి రవికుమార్ చేతులమీదుగా అవార్డులు అందుకుంటున్న రూరల్ సీఐ శేషగిరిరావు, వేటపాలెం ఎస్సైలు జనార్దన్, రాజ్యలక్ష్మి, ఏఎస్సై సత్యనారాయణ, డీఎస్పీ మొయిన్ సీఐ సుబ్బారావు, ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు

ఉత్తమ సేవలకు అవార్డులు

చీరాల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : చీరాల పరిధిలోని వివిధ ప్రభుత్వ విభాగాల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న అధికారులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ వెంకట మురళీ, ఎస్పీ తుషార్ డూడీ, ఎమ్మెల్యే కొండయ్య చేతుల మీదుగా అవార్డులు దక్కాయి. స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు సందర్భంగా బాపట్లలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, డీఎస్పీ ఎండీ మొయిన్, సీఐలు సుబ్బారావు, శేషగిరిరావు, ఎస్సైలు జనార్ధన్, రాజ్యలక్ష్మీ, ఏఎస్సై సత్యనారాయణ అందుకున్నారు. అలాగే మంగళగిరిలో కమీషనరేట్‌లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరక్టర్ నిశాంత్‌కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టర్ రాహుల్‌దేవ్ శర్మ, అడిషనల్ కమిషనర్ దేవకుమార్ చేతుల మీదుగా ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు, మెప్మా మేనేజర్ కొండయ్య అవార్డులు అందుకున్నారు.



మంగళగిరిలో ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు



ప్రశంసాపత్రం అందుకుంటున్న చినగంజాం ఎస్సై రమేష్

చినగంజాం : మండలంలోని చినగంజాం పోలీసుస్టేషన్ ఎస్.ఐ శీలం రమేష్, ఏపీఎం గద్దె పెదసుబ్బారావు, 104 డీఈవో పొదిలి రాఘవలు ఉత్తమ అవార్డులు అందుకున్నారు. వీరికి ఆయా శాఖల సిబ్బంది అభినందనలు తెలిపారు.

యద్దనపూడి,(మార్టూరు): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా శుక్రవారం బాపట్లలో జరిగిన కార్యక్రమంలో యద్దనపూడి స్టేషన్‌లో పనిచేస్తున్న ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు గోరంట్ల శ్రీనివాసరావు, శ్యాంప్రసాద్‌లు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. వీరిద్దని ఎస్ఐ టి రత్నకుమారి తోపాటు సహచర ఉద్యోగులు అభినందించారు.

మార్టూరు : మండల తహసీల్దార్ టి.ప్రశాంతి శుక్రవారం బాపట్లలో ఉత్తమసేవలకు గాను ప్రశంసాపత్రం అందుకున్నారు. ఆయనున్న సిబ్బంది అభినందించారు.

మార్టూరు : మండల తహసీల్దారు టి ప్రశాంతి శుక్రవారం బాపట్లలో రాష్ట్ర విద్యుత్ శాఖా మాత్యులు గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ వెంకట మురళీల చేతుల మీదగా ప్రశంసాపత్రం అందుకున్నారు.





ప్రశంసాపత్రం అందుకుంటున్న పావనికుమారి, మేదరమెట్ల ఎస్సై రఫీ

బల్లికురవ : బల్లికురవ మండలం అంబడిపూడి పశువైద్యాధికారి పావనీకుమారిని ఉత్తమ వైద్యురాలిగా జిల్లా అధికారులు గుర్తించారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంత్రి రవికుమార్, కలెక్టర్ వెంకటమురళీల చేతుల మీదగా అవార్డు అందుకున్నారు.

పాఠశాలకు కుర్చీల బహూకరణ

పంగులూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నూజెళ్లపల్లె గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలకు గ్రామ పీఏసీఎస్ ఛైర్మన్ మద్దినేని కోటేశ్వరరావు 15వేల విలువ చేసే కుర్చీలను బహూకరించారు. స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా కుర్చీలను పాఠశాల ఉపాధ్యాయులకు అందచేశారు.

బ్యాంకు లింకేజీ రుణాలతో కుటుంబాలకు భరోసా



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

చీరాల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం పొదుపు సంఘాల మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాల ద్వారా అందిస్తున్న ఆర్థిక సాయంతో కుటుంబాలు ఆనందంగా సాగుతాయని ఎమ్మెల్యే కొండయ్య పేర్కొన్నారు. శుక్రవారం మెప్మాలోని పొదుపు సంఘాల మహిళలకు రూ.4.20 కోట్లు చెక్కుల పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు చేయూత అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ గోపీకృష్ణ, కమీషనర్ అబ్దుల్ రషీద్, మెప్మా మేనేజర్ కొండయ్య, సిబ్బంది ఉన్నారు.

వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



వ్రతంలో పాల్గొన్న మహిళలు

అద్దంకి, ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి) : శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన సామూహిక వరలక్ష్మీవ్రతం పూజలు వైభవంగా నిర్వహించారు. అద్దంకి పట్టణంతో పాటు పలు గ్రామాల నుంచి మహిళా భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. పూజలకు అవసరమైన పూజా ద్రవ్యాలను దేవస్థానం ఆధ్వర్యంలో సమకూర్చారు. సామూహిక వరలక్ష్మీవ్రతం పూజలకు సుమారు 500 మందికి పైగా భక్తులు పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. ముందుగా ఈఓ తిమ్మానాయుడు, పూజారులు, మహిళా భక్తులు దేవాలయం ప్రదక్షణ చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మహిళా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈవో అసిస్టెంట్ కమిషనర్ తిమ్మానాయుడు, వేదపండితులు హరిశంకరావధాని, పూజారులు తదితరులు పాల్గొన్నారు..

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

- వాయిస్ ఆఫ్ పీపుల్ ప్రతినిధి లంకా భరత్



మొక్కలను నాటుతున్న ఫౌండేషన్ సభ్యులు

పర్చూరు, అగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వాయిస్ ఆప్ పీపుల్స్ ఫౌండేషన్ ప్రతినిధి లంకా భరత్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కడియం నుంచి తెప్పించిన వివిధ రకాల నాలుగు వేల మొక్కలను పంపిణీ చేశారు. గ్రామంలోని ప్రధాన రహదారుల వెంట వాటిని నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక నేతాజీ వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో తులసి శ్రీనివాసరావు, వీరు, సందీప్ తేజ తదితరులు పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ గ్రాండ్ సక్సెస్

- రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్
- 'స్త్రీశక్తి' భాగంగా మహిళలకు ఉచిత బస్సు సేవలు ప్రారంభం



ఉచిత బస్సు సేవను ప్రారంభిస్తున్న మంత్రి రవికుమార్

చీరాల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టి సూపర్‌సిక్స్ పథకాలు గ్రాండ్ సక్సెస్ అయ్యాయని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం ప్రారంభించిన స్త్రీశక్తి ఉచిత బస్సులను చీరాల డిపోలో ఎమ్మెల్యే కొండయ్య ఆధ్వర్యంలో ఎంపీ కృష్ణ ప్రసాద్, కలెక్టర్ వెంకటమురళీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ జగన్‌రెడ్డి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని మభ్యపెట్టి వ్యవస్థను సర్వనాశనం చేశాడన్నారు. ఆర్టీసీ వ్యవస్థను సీఎం చంద్రబాబునాయుడు గాడిలో పెడుతున్నాడన్నారు. 13 లక్షల కిలోమీటర్లు తిరిగిన సర్వీసులను నిలిపి వేసినట్లు వివరించారు. మరోవైపు మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణసేవలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎంపీ కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే కొండయ్యలు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు శుక్రవారం వేడుకలు జరుపుకుంటే పులివెందుల ప్రజలు ఒకరోజు ముందు అక్కడ విడుదలైన ఫలితాల ఆధారంగా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి మహేంద్రనాథ్, ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, తహసీల్దార్ గోపీకృష్ణ, మున్సిపల్ ఛైర్మన్ సాంబశివరావు, కమీషనర్ అబ్దుల్ రషీద్, డిపో మేనేజర్ శ్యామల పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. హ్యాండ్‌లూప్ ఛైర్మన్ సజ్జా హేమలత

మార్టూరు : స్త్రీశక్తి పథకానికి కూటమి ప్రభుత్వం శుక్రవారం శ్రీకారం చుట్టడంతో మండలంలోని టీడీపీ, జనసేన బీజేపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. మార్టూరు ఆర్టీసీ బస్టాండ్ వద్ద పార్టీ శ్రేణులతో కలిసి ముఖ్య మంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అదేవిధంగా ఆర్‌టీసీ బస్సు వద్ద జండాను ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో షేక్ రజాక్, తాటి నాగేశ్వరరావు, కామినేని జనార్దన్, కాకోలు వెంకటేశ్వర్లు, తొండెపు ఆదినారాయణ, కమ్మ శివనాగేశ్వరరావు, గుర్రం శ్రీను, జంపని శ్రీను, గొట్టిపాటి వెంకట్రావు పాల్గొన్నారు.



పర్చూరులో జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న కూటమి నేతలు

పర్చూరు : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం తలపెట్టిన సూపర్ సిక్స్‌లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని శుక్రవారం పర్చూరులో ఆర్‌టీసీ బస్టాండ్‌లో ప్రజా కూటమి నేతలు రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో తెలుగుదేశం మండల, పట్టణ అధ్యక్షులు షేక్.షంషుద్దీన్, ఆకుల శ్రీనివాసరావు, నాయకులు కొల్లా శివరాంప్రసాద్, కొండ్రగుంటి శివనాగేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ దాసరి ఉషారాణి, దాసి సుధారాణి, ఎంపీటీసీ పుల్లెల పద్మా, అడ్డగడ్డ తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లు : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని పర్చూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుంజి వెంకట్రావు అన్నారు. సూపర్‌సిక్స్ పథకాల అమలులో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మహిళలకు స్త్రీశక్తి పథకంలో ఉచిత బస్సును ఇంకొల్లు బస్టాండు ఆవరణలో శుక్రవారం ఆయన ప్రారంభించారు. మహిళల సాధికారతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ అధికారి ఎం.శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, పాలేరు రామకృష్ణ, కరి శ్రీనివాసరావు, వలేరు మార్క్ తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి : మహిళాశక్తి పథకం ద్వారా మహిళలు రాష్ట్రం మొత్తం ఐదు రకాల ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చని అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పద్మావతి అన్నారు. అద్దంకి బస్టాండ్‌లో శుక్రవారం సాయంత్రం మహిళాశక్తి పథకాన్ని ఏఎంసీ ఛైర్మన్ పద్మావతి, డీఎం రామ్మోహనరావులు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డీఎం మహబూబి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ నాగినేని రామకృష్ణ, కౌన్సిలర్‌లు మాగులూరి తిరుపతమ్మ, కంపా రజనీ, సందిరెడ్డి శ్రీనివాసరావు, లహరి తదితరులు పాల్గొన్నారు.



ప్రశంసా పత్రాల ప్రదానం

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన అధికారులు, ఉద్యోగులకు రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ, కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందచేశారు. నెల్లూరులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వాటిని ప్రదానం చేశారు.



మంత్రి నారాయణ నుంచి అవార్డు అందుకుంటున్న విద్యా శాఖ అధికారులు



మోహన్‌రావు



నాగశేఖర్, గుర్రప్ప, శాంతకుమారి, విజయకుమార్

రాజ్యలక్ష్మి, అబ్దుల్ ఖాదర్, సుభద్ర, చాణక్య

అనిల్‌కుమార్ యాదవ్, సౌజన్య, సింధుప్రియ, ఘట్టమనేని శ్రీనివాసులు

శ్రీధర్, వేణుగోపాల్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు

రామారావు, కోటేశ్వరరావు, రోశయ్య, మంగారావు

రవినాయక్, కన్నయ్య, లక్ష్మీనారాయణ, కళ్యాణ్

డాక్టర్ ఫణికుమార్, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ మస్తాన్‌బాషా, డాక్టర్ శేషారత్నం

సుధీర్‌బాబు, మాలకొండయ్య, మంజునాథ్, దొర్నాల హరిబాబు

బషీర్, శాఖవరపు వేణుగోపాల్, పావని, అబ్దుల్ ఖయ్యూం

విజయకుమార్, ప్రసాద్‌రెడ్డి, బాలమురళీకృష్ణ, రమేష్‌బాబు

అచ్యుతమణి, కృష్ణమూర్తి, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, వెంకటేశ్వర్లరావు

కిరణ్, పద్మ, సుధేష్ణ, మస్తాన్ వలీ

మదినిండా మువ్వన్నెలు

- జిల్లావ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు
- ప్రజల్లో ఉప్పొంగిన దేశభక్తి
- ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలు

'భారత్ మాతాకీ జై' అన్న నినాదాలు.. జనగణమన అంటూ జాతీయ గీతంతో జిల్లా ప్రజలు ఉప్పొంగారు. దేశభక్తిని చాటుకుంటూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అట్టహాసంగా జరుపుకున్నారు. దాస్యశృంఖాలల నుంచి దేశానికి విముక్తి లభించి 79 వసంతాలు పూర్తయిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. యువత, విద్యార్థులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. కొందరు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి చాటుకున్నారు. నెల్లూరులోని పోలీసు పరేడు మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. మంత్రి పొంగూరు నారాయణ జాతీయ జెండాను ఎగురవేసి జిల్లా ప్రజలకు సందేశమిచ్చారు. పోలీసుల ధైర్య సాహసాలు, ఫైర్ సిబ్బంది విన్యాసాలు, విద్యార్థుల ఆటపాటలతో మైదానం కళకళలాడింది. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరచిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. చిన్నారులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలను ధరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

● జిల్లా ప్రగతిని చాటిన శకటాలు

నెల్లూరు (సాంస్కృతికం) : నెల్లూరులోని పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన వేడుకలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు తమ ప్రగతిని వివరిస్తూ శకటాలను పోటాపోటీగా అలంకరించి, ప్రదర్శించారు. వీటిలో ప్రథమ స్థానం విద్యా శాఖ శకటానికి దక్కింది. ఇక ద్వితీయ బహుమతిని నెల్లూరు కార్పొరేషన్‌కు, తృతీయ బహుమతి జిల్లా పశుసంవర్ధక శాఖకు దక్కింది.

● మూడింటికే అవకాశం

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తమ ప్రతిభను, దేశభక్తిని చాటేలా పలు విద్యా సంస్థల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు కోసం దాదాపు 30 రోజులుగా సాధన చేస్తారు. కనీసం 6, 7 పాఠశాలలకు జిల్లా కేంద్రం పోలీస్ పెరేడ్ మైదానంలో అవకాశం కల్పించడం పరిపాటి. ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ నిర్వాహక కమిటీ 3 పాఠశాలలకే ప్రదర్శనల అవకాశం కల్పించడం తీవ్ర నిరుత్సాహపరిచింది. అలాగే స్థానిక కళాకారులకు శ్రీవెంకటేశ్వర కస్తూరిబా కళాక్షేత్రంలో ప్రదర్శనలకు జిల్లా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో కల్పించేవారు. అయితే, మూడేళ్ల ఆ ప్రదర్శనలూ జరగడం లేదు. మైదానంలో కోవూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రశంసలు దక్కాయి. కావలి ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు జయహో భారత్, దేశభక్తి గీతాన్ని ఆలపిస్తూ నృత్య ప్రదర్శన చేశారు. నెల్లూరు ఇస్కాన్ సిటీ ఎస్‌ఆర్‌కే నెక్ట్స్ జనరేషన్ స్కూల్ విద్యార్థుల విన్యాసాలూ ఆకట్టుకున్నాయి. కాగా, మైదానంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ఆకట్టుకున్నాయి.



పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తూ..



దుత్తలూరు సెంటర్‌లో జాతీయ రహదారిపై 400 అడుగుల జెండాతో విద్యార్థుల మానవహారం



నెల్లూరులో ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



ప్రథమ బహుమతి అందుకున్న విద్యా శాఖ శకటం



నెల్లూరు : పోలీస్ పరేడు మైదానంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న మంత్రి నారాయణ, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ తదితరులు

స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం

- అందుకు తగ్గట్టుగా జిల్లా విజన్ డాక్యుమెంట్
- ఏటా 15 శాతం వృద్ధిరేటు సాధన లక్ష్యం
- 14,820 ఎకరాల్లో బిందు, తుంపర్ల సేద్యం
- మాజీ సైనికులకు 180 ఎకరాల భూ పంపిణీ

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో మంత్రి నారాయణ

- వివరాలు 8లో..



కందుకూరులో నారీమణులతో ఎమ్మెల్యే ఇంటూరి



బుచ్చిరెడ్డిపాళెంలో మహిళలకు జీరోఫేర్ టికెట్ ఇస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతి



అట్టహాసంగా 'స్త్రీశక్తి' పథకం ప్రారంభం

బస్సుల్లో ఇక మహిళలకు ఉచిత ప్రయాణం

జిల్లావ్యాప్తంగా ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

నారీమణులకు జీరో ఫేర్ టికెట్ల అందజేత

ఆడపడుచుల్లో ఆనందం



బస్సుకు జెండా ఊపుతున్న మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి, కోటంరెడ్డి, సురేష్‌రెడ్డి తదితరులు

- నెల్లూరులో మంత్రి పొంగూరు నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిలు శుక్రవారం సాయంత్రం ఆరు గంటలకు ప్రధాన బస్టాండులో స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించారు. మహిళలకు జీరో ఫేర్ టిక్కెట్లు అందజేశారు.
- కందుకూరులో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పచ్చజెండా ఊపి బస్సును ప్రారంభించారు. మహిళలతో కలిసి కొంతదూరం ప్రయాణించారు.
- కావలిలో ఎమ్మెల్యే వెంకటకృష్ణారెడ్డి, బుచ్చిరెడ్డిపాళెంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు పథకాన్ని ప్రారంభించారు.
- ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ పథకాన్ని ప్రారంభించారు. ఉచిత బస్సు ప్రయాణం ఆడపడుచుల్లో ఎనలేని సంతోషాన్ని, ఉత్సాహాన్ని నింపింది. స్త్రీశక్తి పథక ప్రారంభంతో శుక్రవారం జిల్లా అంతటా పండుగ వాతావరణం నెలకొంది.

నెల్లూరు, ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) నిబంధనల ప్రకారం బస్సులో ఉచితంగా ప్రయాణించే హక్కు (ఆన్ డ్యూటీ అయితే తప్ప) ఆ సంస్థ చైర్మన్‌కు కూడా లేదు. ఈ రోజుల్లో బస్సు ఎక్కేవారు లేరు కానీ ఒక వేళ ఎక్కితే ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా పైసలిచ్చి టిక్కెట్టు కొనాల్సిందే. కానీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీరెవరికీ లేని హక్కును ఆడపడుచులకు కల్పించారు. స్త్రీశక్తి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు పైసా ఖర్చుపెట్టే పనిలేకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికైనా వెళ్లే అవకాశాన్ని కల్పించారు. ఈ పథక ప్రారంభంతో ఆడపడుచుల స్వావలంబన విషయంలో చంద్రబాబు మరో రికార్డు సృష్టించారు. 1999-2009 మధ్య కాలంలో చంద్రబాబు నాయకత్వంలో డ్వాక్రా సంఘాల ఏర్పాటు ఒక ఉద్యమంలా జరిగాయి. మహిళలను ఆర్థిక శక్తులుగా చేయడానికి ఆ రోజు చంద్రబాబు వేసిన బీజం ఈనాడు వటవృక్షమైంది. ఆర్థిక లావాదేవీల్లో డ్వాకా సంఘాలు కీలకంగా ఎదిగాయి. ఇప్పుడు ఆడపడుచులకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ద్వారా ప్రత్యేక గౌరవం కల్పించారు. కుటుంబ వ్యవహారాల్లో, వృత్తి, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో మహిళలు మరింతగా దూసుకుపోవడానికి ఈ స్త్రీశక్తి పథకం చేదోడుగా మారనుంది. భవిష్యత్తులో అన్ని రంగాల్లో మహిళలు మరింత ఎదగడానికి దోహదపడే ఈ పథకం సమాజంలో పెనుమార్పులు తీసుకురానుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో కల్పించిన ఉచిత ప్రయాణాన్ని మహిళలు తమకు దక్కిన ప్రత్యేక గౌరవంగా గుర్తిస్తున్నారు. పథకం ప్రారంభం సందర్భంగా శుక్రవారం సాయంత్రం జిల్లావ్యాప్తంగా మహిళలు పండుగ చేసుకున్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించడాన్ని తెలుగుదేశం ప్రజాప్రతినిధులు గర్వంగా భావించారు



పొదలకూరు : బస్సుకు పచ్చజెండా ఊపుతున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి



కావలి : మహిళలతో కలిసి జీరో ఫేర్ టికెట్ చూపుతున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

ఉచిత ప్రయాణం.. నమ్మలేకున్నా



ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అంటే ఇప్పటికీ నమ్మలేకపోతున్నా. మా బంధువుల ఇళ్లకు వెళ్లి తిరిగి వచ్చే సరికి చార్జీలకే రూ. వందలు ఖర్చు అవుతాయి. అలాంటిది ఇప్పుడు బస్సు ఎక్కి గుర్తింపు కార్డు చూపితే ఉచితంగా ప్రయాణం చేయవచ్చా!? ఈ మాటే ఆనందాన్ని ఇస్తోంది. మహిళలకు ఉచిత ప్రయాణం అందించిన ఈ ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

- ఎం మంజుల

శభాష్..!

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) / వలేటివారిపాలెం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : విధుల్లో ఉత్తమ సేవలు అందించినందుకుగాను జిల్లాకు చెందిన ఇద్దరికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసాపత్రాలు అందజేశారు. విజయవాడ మున్సిపల్ స్టేడియంలో శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో నెల్లూరు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ అక్కిశెట్టి శ్రీహరిరావు సీఎం నుంచి ఇండియన్ పోలీసు మెడల్ అందుకున్నారు. అలాగే వలేటివారిపాళెం మండలం చుండి మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీవెంకటేశ్వర్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ముఖ్యమంత్రి నుంచి ప్రశంసాపత్రం పొందారు.



సీఎం నుంచి ప్రశంసాపత్రం, మెడల్ అందుకుంటున్న ప్రిన్సిపాల్ శ్రీవెంకటేశ్వర్, ఇన్‌స్పెక్టర్ శ్రీహరిరావు

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	120
స్కిన్ చికెన్	220
స్కిన్‌లెస్	244

కోడిగుడ్ల ధర (100) : 520

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)	
ఒక గ్రాము ధర	రూ.9539
వెండి కిలో ధర	రూ. 116900
వెండి ఒక గ్రాము	రూ.119.90

వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక

కావలి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): వైసీపీలో బలమైన బీసీ నాయకుడు జనిగర్ల మహేంద్రయాదవ్ తదితరులు శుక్రవారం ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. కావలి ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో మహేంద్రయాదవ్‌తో పాటు మాజీ కౌన్సిలర్లు తోట శ్రీహరి, సమాధి రవి, నేతలు ఓ శ్రీనివాసులు, పల్లపు కొండలు, కస్య మల్లికార్జున, మామిడాల మధుమోహన్ తదితరులు టీడీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే, ఎంపీ, రాష్ట్ర కనీస వేతనాల కార్పొరేషన్ చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులరెడ్డిలు పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.

ఉత్సాహంగా పంద్రాగస్టు వేడుకలు

● కావలిలో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ● ఊరూరా మువ్వన్నెల జెండా రెపరెపలు

కావలి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కావలిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అద్భుతంగా జరిగాయని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కావలికి వచ్చిన ఎంపీ స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డితో కలిసి రూ.17.06 కోట్లతో చేపట్టనున్న ట్రంకురోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ట్రంకు రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉన్న ఐలవ్ కావలి సెల్ఫీ పాయింట్‌ను సందర్శించి జిల్లాలో ఎక్కడా లేని ఇలాంటి సెల్ఫీ పాయింట్ కావలికి తలమానికం అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వేలాది మంది విద్యార్థులు, ప్రజల నడుమ 100 అడుగుల ఎత్తులో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేకే యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు ఎంపీ, ఎమ్మెల్యేలు బహుమతులు ప్రదానం చేశారు. కావలి పట్టణంలో ట్రాఫిక్ సమస్యను ఎమ్మెల్యే తన దృష్టికి తేవడంతో కేంద్ర రహదారులశాఖ మంత్రి నితిన్‌గడ్కరీని కలిసి ట్రంకురోడ్డు విస్తరణకు కేంద్రం నుంచి రూ.17.06 కోట్లు మంజూరు చేయించానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతన కార్పొరేషన్ చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, జనసేన కావలి ఇన్‌చార్జి అళహరి సుధాకర్, కావలి ఆర్డీవో ఎం. సన్నీ వంశీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ జీ. శ్రావణ్‌కుమార్, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

● **కందుకూరు:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పామూరురోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, స్థానిక ఏరియా ఆసుపత్రి, మున్సిపల్ కార్యాలయం, జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఎన్సీసీ విద్యార్థులు గౌరవవందనం సమర్పించారు. మెరిట్ విద్యార్థులకు సర్టిఫికెట్లు, నగదు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఉత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కందుకూరు సబ్ కలెక్టరు కార్యాలయంలో నూతన సబ్‌కలెక్టరు దామెర హిమవంశీ, సబ్ డివిజన్ పోలీసు కార్యాలయంలో డీఎస్పీ సీహెచ్‌వీ బాలసుబ్రహ్మణ్యం జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. తహసీల్దారు లావణ్య, ఎంపీడీవో రత్నావలి, ఏవో అబ్దుల్‌రహీం, సీనియర్ సివిల్‌జడ్జి శోభారాణిలు ఆయా కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించారు. కళాశాలలు, పాఠశాలల్లో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ శకుంతల, మున్సిపల్ కమిషనర్ కె. అనూష, సీఐ అన్వర్‌బాషా, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కె. విజయ్‌శ్రీనివాస్, టీడీపీ నాయకులు దామా మల్లేశ్వరరావు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, గడ్డం మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు. ఓగూరు వద్ద నిర్వహిస్తున్న చినలాటిరిపి ప్రభుత్వ ఉద్యాన కళాశాలలో, టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జెండా ఆవిష్కరించారు.

● **కావలి(టౌన్):** ఎందరో మహానుభావుల త్యాగఫలమే స్వాతంత్ర్యం అని ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఉత్తమ సేవలందించిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి అవార్డులు అందించి అభినందించారు. చిన్నారులు అందించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో తహసీల్దారు శ్రావణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, పీ.అలేఖ్య, బీజేపీ నేత కందుకూరి సత్యం పాల్గొన్నారు.



కావలి : జాతీయ జెండాలతో ప్రదర్శన నిర్వహిస్తున్న ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

● మున్సిపల్ కార్యాయలంలో నూతనంగా నిర్మించిన జండా దిమ్మెను శుక్రవారం ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ జీ. శ్రావణ్‌కుమార్‌తో కలిసి జెండా ఆవిష్కరించారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన కార్మికులు, సిబ్బందిని సత్కరించి ప్రశంసాపత్రాలు అందచేశారు.

● జనసేన కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి అళహరి సుధాకర్ జెండా ఆవిష్కరించారు. బీజేపీ ఒకటవ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గాంధీబొమ్మ కూడలి వద్ద జరిగిన జెండా ఆవిష్కరణలో తెలుగు సాంస్కృతిక అకాడమి చైర్మన్ ఆర్డీ విల్సన్, నేతలు కందుకూరి సత్యం, అమరా సుబ్బారావు, బ్రహ్మానందం, కంచర్ల మురళి, వీవీ రంగారెడ్డి, కమల, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. రెండవ పట్టణ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ అధ్యక్షతన జనతాపేటలో జెండా ఆవిష్కరించారు.

● మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ప్రతాప్‌కుమార్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు.

● వీఎస్‌యూ పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ సీహెచ్ శ్రీనివాసరావు జాతీయ జెండా ఎగురవేశారు. ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

● జేబీ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం నాయుడు అధ్యక్షతన జరిగిన వేడుకల్లో కరస్పాండెంట్ సుధాకర్‌రెడ్డి పాల్గొని జెండా వందనం చేశారు. అలాగే పట్టణ పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లో జెండా వందనం చేశారు. పలు పాఠశాలల్లో ఎంఈవో గోవిందయ్య జెండా ఆవిష్కరించారు.

● రెడ్‌క్రాస్ కార్యాలయంలో ఆర్డీవో వంశీకృష్ణ జాతీయ జెండా ఎగురవేసి ప్రాంగణంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. రెడ్‌క్రాస్ చైర్మన్ రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

● స్థానిక అక్సామసీద్ ఆవరణలో మౌలానా ముఫ్తీమోలానా సుహెల్ సాహెబ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ప్రముఖులు సర్దార్ కిర్మానీ, మొగల్ సలీంబేగ్, జిలానీ, కరిముల్లా హఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

● **కావలిరూరల్:** మండలంలో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు శ్రావణ్‌కుమార్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రీధర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఆలూరి కొండమ్మ, ఎంపీడీవో శ్రీదేవి, వెలుగు కార్యాలయంలో ఏపీఎం కృష్ణారావు, 1, 2వ పట్టణ పోలీస్ స్టేషన్లలో సీఐలు ఫిరోజ్, గిరిబాబు, రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ తిరుమలరెడ్డి, ముసునూరు కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ సంధ్యారాణి జెండా ఆవిష్కరించారు.



కందుకూరు : జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

● **జలదంకి:** మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. బ్రాహ్మణక్రాకలో జరిగిన వేడుకల్లో కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి పాల్గొని జెండా వందనం చేశారు. తహసీల్దారు ప్రమీల, ఎస్‌ఐ లతీఫున్నీసా, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గోచిపాతల వెంకటరమణయ్య జెండా ఎగురవేశారు.

● **అల్లూరు:** మండలంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దారు లక్ష్మీనారాయణ, ఎంపీడీవో రజనీకాంత్, ఎస్‌ఐ శ్రీనివాసులురెడ్డి, సబ్ రిజిస్ట్రారు రవిజోసెఫ్, కమిషనర్ ఉమామహేశ్వరరావులు తమ కార్యాలయ ఆవరణలో జెండాను ఆవిష్కరించారు. అన్ని సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.

● **బిట్రగుంట:** బోగోలు మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు, కార్యాలయాలు, పాఠశాలు, కళాశాలల్లో త్రివర్ణ పతాకాని ఎగుర వేశారు. తహసీల్దారు సానా శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, డాక్టర్ రామకృష్ణ, ఎస్‌ఐ ప్రభాకరరావులు ఆయా కార్యాలయాల్లో జెండా వందనం చేశారు. పంచాయతీ కార్యాలయాలో కార్యదర్శులు, సర్పంచులు, రైల్వే ఫుట్‌బాల్ క్రీడామైదానంలో బిట్రగుంట వాకర్స్ సభ్యులు, బోగోలులో వ్యాపారులు, రైల్వే పెన్షనర్ అసోసియేషన్ సభ్యులు, ఆర్ఎస్ఆర్ కళాశాలో జెండా పండుగ జరుపుకున్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు వీరాల శ్రీనివాసులు పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నేతలు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, రామోహన్‌రెడ్డి, వేంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● దగదర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో జెండా పండుగ జరుపుకున్నారు. తహసీల్దారు కృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ జంపాని కుమార్ తమ కార్యాలయాలలో జెండా ఆవిష్కరించారు. జడ్పీ హైస్కూలో ప్రధానోపాధ్యాయుడు మారుతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ యువనేత ఎం.భాను చందర్ నాయుడు పాల్గొని జండా ఆవిష్కరించారు. తాను తయారు చేయించిన ఐడీ కార్డులను విద్యార్థులకు పంపిణీ చేశారు. టీడీపీ నేతలు కృష్ణ, వేంకటేశ్వర్లు, గిరీష్, నజీర్, సూరిబాబు పాల్గొన్నారు.

● **కొండాపురం:** తహసీల్దారు సురేష్‌బాబు, ఇన్‌చార్జి ఎంపీడీవో శేషసాయి, ఎంఈవో 1, 2లు రవికుమార్, ఆనందరావు, ఎస్‌ఐ మాల్యాద్రి ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు.

● **లింగసముద్రం:** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ఎం.కోటేశ్వరరావు, ఎంఆర్‌సీ కార్యాలయంలో ఎంఈవో-1 కె మాల్యాద్రి, పీహెచ్‌సీలో సీహెచ్‌వో జీ.శ్రీనివాసులు, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ ఎం నారాయణ, కేజీబీవీలో ప్రత్యేక అధికారి జ్యోతి జెండా ఆవిష్కరించారు. టీడీపీ మండల అధ్యక్షుడు పీ.గురునాథం స్థానిక మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం జాతీయ జెండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో కే.శ్రీనివాసులు, ఎంఈవో-2 ఎంవీ శివకుమార్, టీడీపీ నాయకులు అడపా రంగయ్య, జీ.ప్రసాద్, ఎం.రామారావు, యు.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

● **వలేటివారిపాలెం:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పొనుగోటి మౌనిక జెండా ఆవిష్కరించారు. తహసీల్దారు నయీంఅహ్మద్, ఎంఈవో మల్లికార్జునరావు, ఎస్‌ఐ మరిదినాయుడు, వారి కార్యాలయాల వద్ద, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఈ తాటికొండ మధుబాబు, ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ శివశిద్ధప్ప, పశువైద్యశాలలో ఏడీ ఎంతోటి చెన్నకేశవులు, బీసీ హస్టల్‌లో వార్డెన్ మాల్యాద్రి, వలేటివారిపాలెం హైస్కూల్‌లో హెచ్‌ఎం కమల్‌కుమార్, చుండి మోడల్‌లో ఎస్‌ఎంసీ చైర్మన్ బొమ్మినేని అంకయ్య జాతీయ జెండా ఎగుర వేశారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ ఇటూరి భారతి, టీడీపీ మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, నేతలు వలేటి మధుసూదన్‌రావు, ఇంటూరి హరిబాబు, వలేటి నరసింహం, గుత్తా మహేశ్వరరావు, కాకుమాను ఆంజనేయులు పాల్గొన్నారు.

● **గుడ్లూరు :** పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ వెంకట్రావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు విజయభాస్కర్ జెండా ఎగురవేశారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యాకమిటీ చైర్మన్ ఆర్.మహేంద్ర జెండాను ఆవిష్కరించారు. విద్యార్థుల జాతీయ నాయకుల వేషధారణ ఆకట్టుకుంది.

● **కలిగిరి:** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్స వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మెట్టుకూరు శిరీష, ఎంపీడీఓ ప్రత్యూష, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ఎం గిరీష్, మండల విద్యావనరుల కార్యాలయంలో ఎంఈవో సురేష్, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ ఉమాశంకర్‌లు జాతీయ పతాకం ఎగురవేశారు.

● **ఉలవపాడు:** మండంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దారు శ్రీనివాసులు, ఎంపీడీవో సురేష్, ఎస్‌ఐ అంకమ్మ, ఆయా కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఉలవపాడు, కరేడు ప్రభుత్వ పాఠశాలల్లో గత ఏడాది 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు నగదు, బంగారు పతకాలు అందజేశారు.

'స్త్రీశక్తి'తో మహిళల కళ్లలో ఆనందం : ఎమ్మెల్యే

కావలి(టౌన్), ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మహిళాభ్యున్నతే చంద్ర బాబు ఆశయమని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కావలి ఆర్టీసీ డిపో వద్ద స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పథకంతో మహిళల కళ్లలో ఆనందం కనిపిస్తోందన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం ఆదినారాయణ, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అలేఖ్య, టీడీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా, పట్టణ అధ్యక్ష, కార్యదర్శిలు గుత్తికొండ కిషోర్, జ్యోతి బాబురావు, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోట్లూరు శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, అధికారులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం మహిళా పక్షపాతి

● **కందుకూరు(ఆంధ్రజ్యోతి):** సీఎం చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మహిళల పక్షపాతి అని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్టీసీ డిపోలో శుక్రవారం సాయంత్రం రాష్ట్రప్రభుత్వం స్త్రీశక్తి పేరుతో ప్రకటించిన మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ఆయన ప్రారంభించారు. మహిళలకు జీరో ఫేర్ టిక్కెట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా జారీచేశారు. మహిళలతో కలిసి ఎమ్మెల్యే ఆర్టీసీ బస్సులో మోపాడు వరకు ప్రయాణించారు. కార్యక్రమంలో డిపో మేనేజరు ఆర్. శ్రీనివాసులు, టీడీపీ నాయకులు దామా మల్లేశ్వరరావు, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, మాదాల లక్ష్మీనరసింహం, జనిగర్ల నాగరాజు, పూరిమిట్ల గురునాథం, ఉప్పుటూరి శ్రీనివాసరావు, పిడికిటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

స్త్రీ శక్తి పథకం మహిళలకు ఓ వరం

● **కొండాపురం(ఆంధ్రజ్యోతి):** స్త్రీశక్తి పథకం మహిళలకు వరమని మాజీ జడ్పీటీసీ దామా మహేశ్వరరావు అన్నారు. మండలంలోని సాయిపేట పంచాయతీ మక్కెనవారిపాలెం గ్రామంలో కందుకూరు- ఇస్కపాలెం బస్సును స్థానిక మహిళలతో కలసి ఆయన ప్రారంభించారు. జిల్లా టెలికం బోర్డు మెంబరు తాటికొండ అనూష, కుంకు జయలక్ష్మి, చిమ్మిలి శ్రీదేవి పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

ఉలవపాడు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మన్నేటికోటకు చెందిన ఉపాధి ఇమీ ఫీల్డ్ అసిస్టెంట్ గద్దగుంట శ్రీనివాసులు గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో గ్రామంలో విషాదం నెలకొంది. ఎంపీడీవో బీ సురేష్, ఏపీడీ బాబురావు, ఏపీఎం అబ్దుల్లా, తోటి ఫీల్డ్ అసిస్టెంట్‌లు, మేటీలు శుక్రవారం శ్రీనివాసుల మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మట్టి ఖర్చుల కింద రూ.15000 అందచేశారు.

విద్యార్థులకు నగదు బహుమతులు

లింగసముద్రం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెదపవని జడ్పీ హైస్కూల్‌లో పదవ తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థులు జస్వంత్, టీ.అశోక్, ఎం.బాలచందులకు దాతలు నగదు బహుమతులు అందజేశారు. ముందుగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హెచ్‌ఎం టీ.శ్రీనివాసులు, ఎస్‌ఎంసీ చైర్మన్ డీ రమలు జాతీయ జెండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు ఎం మరియమ్మ, గ్రామ పెద్దలు జీ.సాంబయ్య, ఎస్‌డి నాయబ్‌రసూల్, రామిశెట్టి మాలకొండయ్య, షేక్ రసూల్ అహమ్మద్, ఉపాధ్యాయులు కిలారి వెంకటేశ్వర్లు, కె రమేష్, వైస్ చైర్మన్ ఎం రవి, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీలు, మైక్‌సెట్ వితరణ

వలేటివారిపాలెం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి) : మండలంలోని చుండి మోడల్ ప్రైమరీ స్కూల్‌కు అదే గ్రామానికి చెదిన దాతలు కామినేని వీరయ్య, చొప్పర రాఘవులు చెరో పది కుర్చీలు, చెరువుపల్లి హనుమంతరావు మైక్‌సెట్‌ను హెచ్‌ఎం సోమినేని రవిచంద్రబాబుకు శుక్రవారం అందజేశారు.

మహిళపై దాడి

కొండాపురం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మహిళపై వ్యక్తి దాడి చేసిన ఘటన మర్రిగుంటలో గురువారం రాత్రి జరిగింది. శుక్రవారం బాధి తురాలు మార్తాటి ధనమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కథనం మేరకు.. డ్రైనేజీ కాలువ విషయంపై జరిగిన వివాదంలో ధనమ్మ ఇంట్లో ఉండగా అదే గ్రామానికి చెందిన రాగి వెంకటేశ్వర్లు, రాగి తిరుపాలు, రాగి లక్ష్మిలు కత్తితో, రాళ్లతో దాడి చేశారు. ఈ దాడిలో ధనమ్మకు గాయాలయ్యాయి. ఈ మేరకు కేసు నమోదుచేసి విచారిస్తున్నామని ఎస్ మాల్యాద్రి తెలిపారు.

సరస్వతీ విగ్రహం ఆవిష్కరణ

కావలి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 15వ వార్డు ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నెల్లూరు పార్లమెంట్ తెలుగురైతు ఉపాధ్యక్షుడు బొట్లగుంట శ్రీహరినాయుడు తన సొంత నిధులు వెచ్చించి సరస్వతీ విగ్రహం ఏర్పాటు చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్నాథ్, ఉపాధ్యాయులతో కలిసి ఆ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీహెచ్ ప్రసాద్, రామకృష్ణ, రమేష్, రహంతుల్లా, ఈశ్వరి, గోవిందమ్మ, రఫీ, టీడీపీ నాయకులు మురళీ, వెంకటేశ్వర్లు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు ఏఎంసీ ఎస్సీ మహిళకే!

కందుకూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కందుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఎస్సీ మహిళలకు రిజర్వు చేస్తూ శుక్రవారం సాయంత్రం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా జనరల్‌కు అవకాశం కల్పించాలని కోరుతూ రిజర్వేషన్ మార్పు కోసం ఎమ్మెల్యే నాగేశ్వరరావు పట్టుబట్టడంతో మొదటి రెండు విడతల నామినేటెడ్ పదవుల భర్తీలో కందుకూరు ఏయంసీకి పాలకవర్గం ప్రకటించలేదు. ఈ పదవి కోసం పలువురు టీడీపీ నాయకులు గట్టి ప్రయత్నాలు చేసినా ఎస్సీ మహిళకు రిజర్వు అవుందని తెలిశాక కొందరు ఆలోచన మార్చుకుని ఇతర పదవులు పొందారు. అయితే, కందుకూరు మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు నార్నె రోశయ్య ఈ పదవి కోసం గట్టిగా పట్టుబట్టడంతో రిజర్వేషన్ మార్పు ప్రయత్నాలు చేశారు. మొన్నటివరకు మూడు విడతలు మండల పార్టీ అధ్యక్షుడిగా పని చేసిన రోశయ్య ఇటీవల నూతన కమిటీలలో ఈ పదవిలో మరొకరికి అవకాశం కల్పించి ఏయంసీని ఆశించారు. అనూహ్యంగా ఈ పదవిని ఎస్సీ మహిళకే కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో ఎస్సీ సెల్‌లో పార్టీలో ఎంతోకాలంగా పనిచేస్తున్న అనేకమంది ఈ పదవిని ఆశిస్తుండటంతో అదృష్టం ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి.

వాడవాడలా జాతీయ జెండా రెపరెపలు



ఆత్మకూరు: తహసీల్దారు కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఆర్డీవో పావని



ఉదయగిరి తహసీల్దారు కార్యాలయ ఆవరణలో జెండా ఎగురవేసి వందనం చేస్తున్న తహసీల్దారు తదితరులు

ఆత్మకూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో స్వాతంత్ర్య దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ జి వెంకటరమణమ్మ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి గంగాప్రసాద్, టీడీపీ పట్టణాధ్యక్షుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల చంద్రారెడ్డి, టీడీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి కరటంపాటి సుధాకర్, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, మెప్మా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తహసీల్దారు కార్యాలయ ప్రాంగణంలో ఆర్డీవో బి పావని జెండాను ఆవిష్కరించారు. ముందుగా ప్రాంగణంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తహసీల్దారు పద్మజాకుమారి, వీఆర్వోలు పాల్గొన్నారు. ఎంపీడీవో, వెలుగు కార్యాలయాల్లో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి రఫీఖాన్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. డిఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ కె వేణుగోపాల్, పోలీసుస్టేషన్ ఆవరణలో సీఐ జి గంగాధర్ జెండాను ఎగురవేశారు. ఎస్‌ఐలు షేక్ జిలానీ, సాయిప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఎల్ఆర్‌పల్లిలోని నేతాజీ సుభాష్‌చంద్రబోస్ ఆవాసియా అర్బన్ రెసిడెన్షియల్ హాస్టల్‌లో ఎంఈవో అనంతలక్ష్మీ జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీవోడి ముద్దా కృపారావు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఆర్డీవో, ఐసీడీఎస్, మార్కెట్‌యార్డ్, ఏబీసీడబ్ల్యువో, ఏఎస్‌డబ్ల్యువో, వ్యవసాయ శాఖ, ఎంఈవో, జలవనరుల శాఖ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఎక్సైజ్ కార్యాలయం, ప్రభుత్వ వైద్యశాల, అటవీశాఖ, ఐసీడీఎస్ ప్రాజెక్టు, విద్యుత్ శాఖ, ఐకేపీ, సబ్‌రిజిస్ట్రార్, ట్రెజరీ, తదితర కార్యాలయాలు, సచివాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

● **సంగం :** తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు సోమ్లానాయిక్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పద్మావతమ్మ, ఎంపీడీవో షాలెట్, సర్కిల్ కార్యాలయంలో సీఐ వేమారెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ నాగార్జునరెడ్డి, ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారి శ్రీనివాసులురెడ్డి, ఇరిగేషన్ కార్యాలయంలో ఏఈ వినయ్‌కుమార్, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ మన్మధరావు జాతీయ జెండాను ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో వేడుకలు నిర్వహించారు. అన్ని పంచాయతీల్లో ఆయా సర్పంచులు జాతీయ జెండాను ఎగురవేశారు.

● **చేజర్ల:** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిపి విజయభాస్కర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీవో జి అమర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ తిరుమలరావు, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు మురళి, చేజర్ల పీహెచ్‌సీలో డా. మెహబత్, డా. అంశుధర్, సిబ్బంది, పీఏసీఎస్‌లో సొసైటీ అధ్యక్షుడు బూదళ్ళ వీరరాఘవరెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో హిమబిందు, చిత్తలూరు పీహెచ్‌సీలో స్థానిక నాయకులు మోదేపల్లి పెంచలనాయుడు, డా. నవీన్, డా. నరసింహరావు, లుంబిని విద్యాలయంలో కరస్పాండెంట్ రమేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే అన్ని పాఠశాలలు, సచివాలయాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

● **కలువాయి:** ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి, తహసీల్దారు కార్యాలయంలో ఇన్‌చార్జ్ తహసీల్దారు వెంకటేశ్వర్లు, పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ కోటయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హైస్కూల్ ప్లస్‌లో గత ఏడాది ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ప్రతిభ కనబరచిన పి ఉషారాణి, డి పూజితకు నెల్లూరులోని కిమ్స్ వైద్యశాల ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కె బాలకొండయ్య ఒక్కొక్కరికి రూ.10వేలు వంతున జడ్పీటీసీ బి అనిల్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కుల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం, ఆయన సతీమణి నళినమ్మ పాల్గొన్నారు.

● **అనంతసాగరం:** తహసీల్దారు కార్యాలయం వద్ద ఎంఆర్‌వో జయవర్ధన్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో ఐజాక్‌ప్రవీణ్, గ్రంథాలయంలో గ్రంథపాలకుడు నారాయణరావు జెండాను ఆవిష్కరించారు.

● **ఏఎస్ పేట:** తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు అనిల్ కుమార్, ఎంపిడివో కార్యాలయంలో ఎంపీపీ పద్మజారెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ సైదులు, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో జ్యోతి, నాయబ్‌రసూల్ దర్గాలోని వక్ఫ్‌బోర్డు కార్యాలయంలో ఈవో హజాసేన్, రాజవోలు సొసైటీ కార్యాలయంలో చెర్మన్ కాటంరెడ్డి నరసింహరెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏవో సురేష్‌బాబు, అన్ని పాఠశాలల్లో హెచ్‌ఎంలు జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు.

● **ఉదయగిరి :** స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయాధికారి అంజయ్య, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ఎల్ రామ్మోహన్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ ఇంద్రసేనారెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అప్పాజీ, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో శ్రీనివాసులు, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎల్ నారాయణస్వామి, వ్యవసాయ కళాశాలలో అసోసియేట్ డీన్ కృష్ణారెడ్డిలు జెండా ఎగురవేశారు.

● **దుత్తలూరు:** తహసీల్దారు, ఎంపీడీవో, వ్యవసాయ, ఎంఈవో, ఉపాధిహామీ, పోలీస్‌స్టేషన్‌లతోపాటు, పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. తహసీల్దారు కార్యాల యంలో తహసీల్దారు నాగరాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

● **వరికుంటపాడు(ఉదయగిరి రూరల్):** స్థానిక సొసైటీ కార్యాలయంలో చైర్మన్ గుర్రం గోపి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు హేమంత్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వెంకటలక్ష్మమ్మ, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ రఘునాథ్, వైద్యశాలలో వైద్యాధికారి కరీష్మా, వెలుగు కార్యాలయంలో ఏపీఎం సుధాకర్‌రావు, విద్యావనరుల కేంద్రంలో ఎంఈవోలు కొండయ్య, రమణయ్య, వ్యవసాయ కార్యాలయంలో ఏవో సునీల్, ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో నిర్వాహకులు చంచల ఓబయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ చంద్ర మధుసూదనరావు, జడ్పీటీసీ రావిళ్ల నాగేంద్ర, యూనిట్ ఇన్‌చార్జి నాదిండ్ల రాజేంద్ర, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌యాదవ్, వైస్ ఎంపీపీ దేవనబోయిన మధు, సొసైటీ డెరెక్టర్లు మానం కొండలరావు, మేడిద వెంకటేశ్వర్లు, ఎంపీడీ గోపిశ్రీనివాస్ పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

● వింజమూరు : మండల తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు హమీద్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నల్లగొండ్ల సృజన, సొసైటీ కార్యాలయంలో నూతన చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లుయాదవ్, మాశిలామణి హాస్పిటల్ ఆవరణలో డాక్టర్ మాశిలామణి జెండా ఆవిష్కరించారు.

మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



ఆత్మకూరులో ఉచిత బస్సును ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ

ఆత్మకూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మహిళల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలను అమలుచేస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ జి వెంకటరమణమ్మ తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ వద్ద శుక్రవారం ఆమె పలువురు ప్రజాప్రతినిధులు, టీడీపీ, బీజేపీ నేతలతో కలిసి స్త్రీశక్తి పథకం కింద ఆర్టీసీ బస్సును జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డనరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ సర్వీస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. బస్సుల్లో ఆధార్, రేషన్, ఓటరు కార్డుల్లో ఏదోకటి చూపిస్తే జీరో ఫేర్ టికెట్ ఇస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి తోడేటి వెంకయ్య, సోమశిల ప్రాజెక్ట్ చైర్మన్ కేశవచౌదరి, ఏఎంసీ వైస్‌చైర్మన్ గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, టీడీపీ నాయకులు పులిమి శైలజారెడ్డి, చంద్రా వెంకట సుబ్బానాయుడు, దావా పెంచలరావు, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, మెట్టుకూరు కృష్ణారెడ్డి, రామస్వామిపల్లి మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం శివకేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీశక్తి పథకం నారీమణులకు వరం

● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెంచలబాబు

ఉదయగిరి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న స్త్రీశక్తి పథకం నారీమణులకు ఓ వరం లాంటిదని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో స్త్రీశక్తి పథకం (ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం)లో భాగంగా కలిగిరి ఎంపీపీ మెట్టుకూరి శిరీష, డిప్యూటీ సీటీఎం రమేష్, టీడీపీ నాయకులు, డిపో అధికారులతో కలిసి ప్రత్యేక పూజలు చేపట్టి జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, మండల టీడీపీ కన్వీనర్ బయ్యన్న, సొసైటీ, గండిపాళెం జలాశయ చైర్మన్లు గడ్డం వెంకటేశ్వర్లు, కెవీ రంగారావు, ఏ వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు రియాజ్, ఎల్‌సీ రమణారెడ్డి, జ్యోతి, బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, తుమ్మల కిరణ్, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఉదయగిరిలో జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు